Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక : 254 | పేజీలు 8 | వెల : 5 | ఫిబ్రవరి 16 ఆదివారం 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్


తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజీ |
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఫ్రంట్ పేజీ : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

# అప్పులు చేస్తే తప్ప సంక్షేమ పథకాలు సాగేలా లేవు



**నెల్లూరు:** అప్పులు చేస్తేనే సంక్షేమ పథకాలు అమలు చేసే పరిస్థితి వచ్చిందని సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు.. నెల్లూరు జిల్లా కందుకూరులో మాట్లాడిన ఆయన.. రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది.. అప్పులు చేస్తేనే కానీ సంక్షేమ పథకాలు అమలు చేసే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.. ఒకప్పుడు వ్యవసాయానికి పంజాబ్ ఎంతో ప్రసిద్ధి చెందింది.. పురుగుమందులు విచ్చలవిడిగా వాడడం వల్ల అక్కడ ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన చెందారు. చాలా మంది క్యాన్సర్ బారిన పడుతున్నారు.. రాబోయే రోజుల్లో క్యాన్సర్ విస్తృతం కానుంది.. ఇప్పటి నుంచే ప్రజలు

అప్రమత్తం కావాలని హెచ్చరించారు. ఎరువులు వేయకుండా పాత పద్ధతిలో వ్యవసాయం చేసే విధానాలను ప్రోత్సహిస్తున్నాను.. మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే ఉంది.. ప్రకృతి సేద్యాన్ని మరింత ప్రోత్సహిస్తామని అన్నారు.. చెత్త నుంచి సంపదను సృష్టించే కార్యక్రమాలను చేపడుతున్నాం.. పేపర్లు . బాటిళ్లను రీసైక్లింగ్ చేసే విధానాలను తీసుకువస్తున్నాం.. కందుకూర్‌లో 25 టన్నుల టన్నుల చెత్తను రీ సైక్లింగ్ చేసే పక్రియను ప్రారంభించడం అభినందనీయం అన్నారు.. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచే బాధ్యతను సర్పంచులు తీసుకోవాలి.. కంపోస్ట్ తయారు చేసేందుకు షెడ్లు కూడా నిర్మించాం.. గ్రామాల్లో చెత్త పేరు కోకుండా సర్పంచులు చూసుకోవాలి.. ఏ సర్పంచ్ బాగా చేస్తే వారిని ప్రోత్సహిస్తాం అని బాబు అన్నారు. మున్సిపాలిటీలలో మునిసిపల్ చైర్మన్ లపై ఆ బాధ్యత ఉంటుంది.. అందరికీ ర్యాంకులు ఇస్తాం.. రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ చేసే వరకూ కార్యక్రమాలను కొనసాగిస్తాం.. 30 ఏళ్ల ముందు నేను డ్రిప్ ఇర్రిగేషన్ పెడితే అందరూ ఎగతాళి చేశారు.. ఇప్పుడు అది సర్వసాధారణమైంది.. గతంలో ఐ.టీ. గురించి మాట్లాడా.. ఇప్పుడు ఏ.ఐ. గురించి మాట్లాడుతున్నా.. గతంలో ఉద్యోగాలు చేయమని చెప్పా.. ఇప్పుడు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని కోరుతున్నాను అన్నారు. ప్రజల ఆహారపు అలవాట్లు మారాయి.. గతంలో అందరూ రాగిసంగటి తినేవారు.. ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు రూపాయల కిలో బియ్యం తీసుకువచ్చారు.. ఇప్పుడు తృణ ధాన్యాలపై ప్రజల ఆసక్తిని చెబుతున్నారు.. రైతులలో కూడా మార్పు రావాలి.. ప్రజల అవసరాలకు అనువైన పంటలను పండించాలని సూచించారు. ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకం కింద ఇంటి వద్ద విద్యుత్ ఉత్పత్తి చేసుకోవచ్చు.. పేదరికం లేని సమాజాన్ని సాధించేందుకు అండగా ఉంటా.. పి 4 విధానాన్ని తీసుకువస్తున్నాం.. స్కిల్ డెవలప్మెంట్ పై ప్రత్యేక శ్రద్ద పెడతాం అన్నారు చంద్రబాబు.. పొదుపు సంఘాలు పెట్టినప్పుడు కొందరు ఎగతాళి చేశారు..

# ఆశావర్కర్లను తొలగించబోం



## ఉద్యోగభద్రత కల్పించాలన్న వర్కర్లు మంత్రి లోకేశ్‌కు విన్నవించిన ఆశాలు

**విశాఖపట్నం:** ఎయిర్ పోర్టులో మంత్రి నారా లోకేష్ ని ఆశ వర్కర్లు కలిశారు. ఈ సందర్భంగా, తమకు ఉద్యోగ భద్రత కల్పించాలఅంటూ మంత్రికి వినతి పత్రం అందించారు. మూడు సంవత్సరాల కాలం పరిమితిని రద్దు చేయాలి.. ఉద్యోగ భద్రత కల్పించాలన అన్నారు. వేతనాలు వ్యక్తిగత అకౌంట్లో వేయాలి అని ఆశా వర్కర్లు కోరారు. నారా లోకేష్ ఈ విషయంపై సానుకూలంగా స్పందించి ఆశా వర్కర్లను మేము తీసేయం మీరు కొనసాగుతారని హామీ ఇచ్చారు. ఇక, టీడీపీ కార్పొరేటర్లు మమ్మల్ని తొలగించమని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారు అంటూ ఆశా వర్కర్లు ఆవేదన వ్యక్తం చేశారు.అయితే, గత వైసీపీ ప్రభుత్వంలో కండువా వేసుకుని పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్నామంటే పీడీ బాపూనాయుడు ఒత్తిడి కారణంగా అని ఆశా వర్కర్లు తెలిపారు. మొత్తం యూసీడీని వైసీపీ పార్టీ యంత్రంగంగా మార్చారు అని వారు పేర్కొన్నారు. అలాగే, మమ్మల్ని రాజకీయాల్లోకి కూడా లాగొద్దు.. ప్రభుత్వ ఉద్యోగులుగా కొనసాగించండి అని వేడుకున్నారు. ఇదిలావుంటే ఎస్సీ యువకుడిని కిడ్నాప్ చేసినందుకే వల్లభనేని వంశీ జైలుకెళ్లారని మంత్రి లోకేశ్ అన్నారు. ఈ కేసులో అన్ని వాస్తవాలు బయటకు వస్తాయన్న ఆయన.. చట్టపరంగా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. తప్పు చేసిన వైకాపా నేతలు, అధికారులను చట్టపరంగా శిక్షిస్తామని యువగళంలో రెడ్ బుక్ చూపించి చెప్పామన్నారు. తెలుగుదేశం నాయకుల్ని గత ఐదేళ్లలో చట్టాలు ఉల్లంఘించి ఇబ్బందిపెట్టిన వారిపట్ల రెడ్ బుక్ అమలవుతుందని తెలిపారు. 2019-24 మధ్య సాగిన అరాచకపాలన ప్రజలందరికీ తెలుసన్నారు. ప్రజాసమస్యలపై పోరాడుతుంటే అడుగడుగునా ఇబ్బందులు పెట్టి..

చంద్రబాబు బయటకు రాకుండా ఇంటి గేటుకు తాళ్లు కూడా కట్టారని గుర్తు చేశారు.

# ఏడాదికి రూ.5 వేలకోట్లు కేటాయించాలన్న షర్మిల



ఏపీలో రైతాంగం మద్దతు ధరలు లేక ఇబ్బందులు పడుతోందని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల విమర్శించారు. ధరల స్థిరీకరణ నిధి పేరుతో చంద్రబాబు, వైఎస్ జగన్ రైతులను నిండా మోసం చేశారని ఆరోపించారు. రాజకీయాలే తప్ప రైతుల గురించి పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఏపీ ప్రభుత్వం వెంటనే ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేయాలని.. అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఇస్తామన్న రూ.20 వేలు వెంటనే వారి బ్యాంకు ఖాతాల్లో జమచేయాలని ప్రభుత్వాన్ని షర్మిల డిమాండ్ చేశారు.

టీడీపీ కూటమి సర్కారుపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల మరోసారి మండిపడ్డారు. రైతులు ఇబ్బందుల్లో ఉన్నారని.. వెంటనే అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ధరల స్థిరీకరణ నిధి పేరుతో ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రైతులను మోసం చేశారని షర్మిల ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా వైఎస్ షర్మిల ట్వీట్ చేశారు.

"లక్షల్లో అప్పులు, రోజుకో బలవన్మరణం. రైతు ఆత్మహత్యల్లో మూడో స్థానం. ఇది మన రాష్ట్రంలో రైతుల దీనస్థితి. ప్రభుత్వాలు మారినా రైతుల తలరాతలు మాత్రం మారడం లేదు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు గిట్టుబాటు ధర దక్కడం లేదు. రైతులను పట్టించుకొనే దిక్కు లేదు. కాంగ్రెస్ పాలనలో మహానేత వైఎస్ఆర్ సీఎంగా ఉన్నప్పుడు అన్నపూర్ణగా పేరొంది పంటల దిగుబడుల్లో దేశానికే ఆదర్శంగా రాష్ట్రాన్ని నిలిపిన రైతులు.. నేడు గిట్టుబాటు లేక అల్లాడుతున్నారు. మిర్చి రైతు విలవిలాడుతుంటే.. కంది రైతు కంట కన్నీరు పెడుతున్నారు. కూరగాయల ధరలకు మార్కెట్ లో రెక్కలొస్తున్నా.. రైతుకు పెట్టుబడి మాత్రం అందక పండిన పంటకు నిప్పు పెట్టుకొనే దీనస్థితి." అంటూ వైఎస్ షర్మిల ట్వీట్ చేశారు.

మరోవైపు గత పదేళ్లుగా ఏపీలోని ప్రభుత్వాలు రైతాంగానికి మాయమాటలు చెప్తూనే ఉన్నాయని వైఎస్ షర్మిల ఆరోపించారు. చంద్రబాబు మొదటి 5 ఏళ్లు ఏడాదికి రూ.5 వేల కోట్లతో ధర స్థిరీకరణ నిధి అని మాట తప్పితే.. వైఎస్ జగన్ ఏడాదికి రూ.3 వేల కోట్లతో నిధి అని మోసం చేశారని మండిపడ్డారు. చంద్రబాబు, వైఎస్ జగన్ ఇద్దరూ కలిసి రాష్ట్ర రైతులను నిండా ముంచారని విమర్శించారు. ధరల స్థిరీకరణ పేరుతో రాజకీయాలు చేశారే తప్ప.. రూపాయి ఇచ్చింది లేదని విమర్శించారు. రాష్ట్రంలో రైతులు పండించిన వరి ధాన్యానికి బస్తాకు రూ.1400 మించి ధర అందడం లేదన్న షర్మిల.. పత్తి ధర కూడా రూ.12 వేల నుంచి రూ.6 వేలకు పడిపోయిందని ప్రభుత్వానికి

> కాంగ్రెస్ పాలనలో మహానేత వైఎస్ఆర్ సీఎంగా ఉన్నప్పుడు అన్నపూర్ణగా పేరొంది పంటల దిగుబడుల్లో దేశానికే ఆదర్శంగా రాష్ట్రాన్ని నిలిపిన రైతులు.. నేడు గిట్టుబాటు లేక అల్లాడుతున్నారు. మిర్చి రైతు విలవిలాడుతుంటే.. కంది రైతు కంట కన్నీరు పెడుతున్నారు. కూరగాయల ధరలకు మార్కెట్ లో రెక్కలొస్తున్నా.. రైతుకు పెట్టుబడి మాత్రం అందక పండిన పంటకు నిప్పు పెట్టుకొనే దీనస్థితి."

గుర్తు చేశారు. మిర్చి. కంది రైతులు కూడా ధరలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఏపీలోని 55 లక్షల మంది రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా ధరల స్థిరీకరణ నిధిని తక్షణం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఏడాదికి రూ.5 వేల కోట్లు ధరల స్థిరీకరణ కోసం కేటాయించాలని కోరారు. అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఇస్తామని చెప్పిన రూ.20 వేల సహాయాన్ని వెంటనే ఖాతాల్లో జమ చేయాలని కాంగ్రెస్ పార్టీ తరుపున వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.

# దేశానికి రోడ్‌మ్యాప్ కానున్న కులగణన



## ఫిరాయింపులపై కోర్టు ఆదేశాల మేరకు నడుచుకుంటాం

## రాహుల్‌తో సిఎం రేవంత్ భేటీ కేబినేట్‌పై చర్చించలేదని వెల్లడి

**న్యూఢిల్లీ:** తెలంగాణలో కులగణన దేశానికి రోడ్ మ్యాప్ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దిల్లీ పర్యటనలో భాగంగా సుమారు గంటసేపు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో సమావేశమైన రేవంత్‌రెడ్డి .. తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. కులగణన, ఎస్సీ వర్గీకరణ అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చినట్టు తెలుస్తోంది. భేటీ అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు.

కులగణన ద్వారా ప్రజాసంక్షేమానికి బాటలు వేస్తున్నాం అని అన్నారు. కులగణన, ఎస్సీ వర్గీకరణలో తెలంగాణ ఒక రోల్ మోడల్. రాహుల్ గాంధీ చెప్పింది నేను కచ్చితంగా చేస్తా. రాష్ట్రంలో కులగణన సమగ్రంగా నిర్వహించాం. ఇందులో వెల్లడైన వివరాల ఆధారంగా భవిష్యత్తులో కమిషన్ గాని కమిటీ గాని వేసి ప్రజలకు ఏ విధంగా సంక్షేమ ఫలాలు చేరువ చేయాలనే దానిపై కసరత్తు చేస్తాం అని వివరించారు.

పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై కోర్టు ఉత్తర్వుల ప్రకారం నడుచుకుంటాం అన్నారు. ప్రధాని మోదీని వ్యక్తిగతంగా తాను తిట్టలేదు. మోదీ పుట్టుకతో బీసీ కాదని మాత్రమే చెప్పాను. పుట్టుకతో బీసీ కాదు కాబట్టే బీసీల పట్ల ఆయనకు చిత్తశుద్ధి లేదని అన్నాను. నా వ్యాఖ్యలను కిషన్‌రెడ్డి, బండి సంజయ్ వక్రీకరించారు.

మోదీకి చిత్తశుద్ధి ఉంటే జనగణనలో కులగణన కూడా చేయాలి. మంత్రివర్గ విస్తరణపై రాహుల్ గాంధీతో చర్చించలేదు. బడ్జెట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు తెస్తాం అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# ఏవోబీలో మావోయిస్టులు అమర్చిన డంప్‌లు స్వాధీనం



ఆంధ్రా - ఒడిశా సరిహద్దులో మావోయిస్టులు అమర్చిన డంప్‌లను పోలీసు బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. డంప్‌లో బాంబులు, ఎలక్ట్రిక్ డిటోనేటర్లు, ఎస్ఎంబీఎల్ తుపాకులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

ఆంధ్రా ఒడిశా సరిహద్దులో మావోయిస్టులు అమర్చిన డంప్‌లను పోలీసు బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. డంప్‌లో బాంబులు, ఎలక్ట్రిక్ డిటోనేటర్లు, ఎస్ఎంబీఎల్ తుపాకులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. 5 కిలోల బరువైన ప్రెషర్ బాంబ్, 5 టిఫిన్ ఐఈడీ బాంబులు, 3 ఎలక్ట్రిక్ డిటోనేటర్లు, ఎలక్ట్రికల్ వైర్లు, 2 ఎస్ఎంబీఎల్ తుపాకులు ఉన్నట్లు పేర్కొన్నారు. స్వాధీనం చేసుకున్న బాంబులను నిర్వీర్యం చేసినట్లు మల్కాన్‌గిరి పోలీసు కార్యాలయం ప్రకటించింది. అయితే ఏవోబీలో మావోయిస్టులు నాలుగు చోట్ల డంప్‌లు అమర్చినట్లు పేర్కొంది. భారీగా డంప్ లభ్యమైన నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో పోలీసులు నిఘా పెంచారు. అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

# వివాహిత కేసులో సంచలన విషయాలు..




విశాఖపట్నం వివాహిత ఆత్మహత్య కేసులో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. అతని ఫోన్ స్వాధీనం చేసుకున్న గోపాలపట్నం పోలీసులు.. అందులో ఉన్నది చూసి షాక్ తిన్నారు. నాగేంద్రబాబు మొబైల్ ఫోన్‌లో వందలకొద్ద పోర్న్ వీడియోలు ఉన్నట్లు గుర్తించారు. గూగుల్ హిస్టరీ చూసి షాక్ తిన్నారు. అలాగే శృంగార సామర్థ్యం పెంచుకునేందుకు మందుల కోసం నాగేంద్రబాబు వెతికినట్లు పోలీసులు తెలిపారు. విశాఖపట్నం నవవధువు మృతి కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసులో భర్త నాగేంద్రబాబును అరెస్ట్ చేసిన గోపాలపట్నం పోలీసులు.. అతణ్ని రిమాండ్‌కు తరలించారు. ఇక నాగేంద్రబాబు సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్న పోలీసులు అందులో ఉన్నది చూసి షాక్ తిన్నారు. ఘటనకు సంబంధించి పోలీసులు చెప్తున్న వివరాల ప్రకారం.. విశాఖపట్నం జిల్లా గోపాలపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. స్థానికంగా ఉంటే నాగేంద్రబాబు అనే వ్యక్తి ఎలక్ట్రీషియన్‌గా పని చేస్తున్నాడు. అతనికి గాజువాకకు చెందిన యువతితో 2024 మార్చిలో పెళ్లైంది.

పెళ్లైన నెలరోజులు వీరి సంసారం సాఫీగానే సాగింది. అయితే ఆ తర్వాత నాగేంద్రబాబులోని రాక్షసత్వం బయటకు వచ్చింది. నాగేంద్రబాబు ఆన్ లైన్‌లో పోర్న్ వీడియోలు చూసే వాడు. ఆ అలవాటుకు బానిసగా మారిపోయాడు. దీనికి తోడు నరాల బలహీనతతో బాధపడుతున్న నాగేంద్రబాబు.. శృంగార సామర్థ్యం పెంచుకునేందుకు మాత్రలు కూడా వాడుతూ వచ్చాడు. పోర్న్ వీడియోలు చూస్తూ వాటికి బానిసైన నాగేంద్రబాబు.. ఆ తరహాలోనే తనతో ఉండాలంటూ భార్యపై ఒత్తిడి తెచ్చేవాడు. భర్త బలవంతం, ఒత్తిడిని ఆ భార్య భరించలేకపోయింది. గురువారం రాత్రి మానసిక వేదనతో బలవన్మరణానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో బాధితురాలి తల్లి దండ్రుల ఫిర్యాదు మేరకు గోపాలపట్నం పోలీసులు కేసు నమోదు చేశారు. భర్తను అరెస్ట్ చేసి.. అతని నుంచి మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలో నాగేంద్రబాబు మొబైల్ ఫోన్ ఓపెన్ చేసి చూసిన పోలీసులు షాక్ తిన్నట్లు తెలిసింది. నాగేంద్రబాబు ఫోన్‌లో వందల సంఖ్యలో పోర్న్ వీడియోలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. నాగేంద్రబాబు మొబైల్ ఫోన్‌లో గూగుల్ హిస్టరీ చూసి పోలీసులు కంగుతిన్నారు. శృంగార సామర్థ్యం పెంచుకునేందుకు నాగేంద్రబాబు మందుల కోసం వెతికినట్లు గూగుల్ హిస్టరీని చూసి తెలుసుకున్నారు. భార్యను పెళ్లయిన నుంచి వేధించేవాడని.. వీడియోలఅలానే చేయాలని ఒత్తిడి తెచ్చేవాడని మృతురాలి బంధువులు ఆరోపిస్తున్నారు.

# వాలెంటైన్స్ డే రోజున ప్రేమోన్మాది యువతిపై యాసిడ్‌తో దాడి



వాలెంటైన్స్ డే రోజున అన్నమయ్య జిల్లాలోని గుర్రంకొండ మండలంలోని ప్యారంపల్లెకు చెందిన గౌతమి(23) అనే యువతిపై ప్రేమోన్మాది గణేష్ కత్తితో పొడిచి ముఖంపై యాసిడ్ పోశాడు.

వాలెంటైన్స్ డే రోజున ఓ ప్రేమోన్మాది యువతిపై యాసిడ్‌తో దాడి చేయడం సంచలనంగా మారింది. అన్నమయ్య జిల్లాలోని గుర్రంకొండ మండలంలోని ప్యారంపల్లెకు చెందిన గౌతమి(23) అనే యువతిపై ప్రేమోన్మాది గణేష్ కత్తితో పొడిచి ముఖంపై యాసిడ్ పోశాడు. దీంతో బాధితురాలు తీవ్రంగా గాయపడింది. వెంటనే ఆమె స్థానికులు మదనపల్లెలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్య చికిత్స కోసం బెంగళూరుకు తరలించారు. గౌతమికి ఏప్రిల్ 29న పెళ్లి నిశ్చయమైంది. ఈ నేపథ్యంలోనే గౌతమి పెళ్లిపై గణేష్ కోపం పెంచుకుని దాడికి పాల్పడ్డాడు. నిందితుడు మదనపల్లె అమ్మ చెరువుమిట్టకు చెందినవాడిగా పోలీసులు గుర్తించారు. మదనెపల్లే జడ్జి బాధితురాలి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు హోం మంత్రి వంగలపూడి అనిత తీవ్రంగా ఖండించారు. నిందితుడిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించరాదని ఆదేశాలు జారీ చేశారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.బాధితురాలికి ప్రభుత్వం తరుపున ఆదుకుంటామని సీఎం వెల్లడించారు. ఘటనపై వైసీపీ అధ్యక్షుడు , మాజీ సీఎం వైఎస్ జగన్ తీవ్రంగా ఖండించారు. నిందితుడిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఏ లెక్కన 42శాతం రిజర్వేషన్లు ఇస్తారు

**ఖమ్మం:** బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం మాత్రమే రిజర్వేషన్లు కల్పిస్తామనడం దారుణమని, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బీసీ సంఘాలతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన తప్పుడు లెక్కల ప్రకారం చూసినా రాష్ట్రంలో బీసీలు 46 శాతం ఉన్నారని, రీ సర్వే చేయడంతో మరో 1.5 లేదా 2 శాతం బీసీల జనాభా పెరుగుతుందని తెలిపారు. అంటే మొత్తం బీసీల జనాభా దాదాపు 48 శాతం ఉంటుందని అంచనా వేశారు. 48 శాతం బీసీలు ఉంటే ఏ ప్రాతిపదికన 42 శాతం రిజర్వేషన్లు ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కానీ ఈ మూడు రంగాలకు కలిపి ఒకే బిల్లు పెడితే న్యాయపరమైన చిక్కులు వస్తాయని అభిప్రాయపడ్డారు. ఏ ఒక్క అంశంపై అయినా ఎవరైనా కోర్టుకు వెళ్తే మొత్తం బిల్లు చెల్లకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మూడు రంగాలకు సంబంధించి వేర్వేరు బిల్లులను పెట్టాలని డిమాండ్ చేశారు. ముస్లింలు, బీసీలకు కలిపి మొత్తం 56 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రతిపాదించారు. రిజర్వేషన్ల విషయంలో హిందువులు, ముస్లింలకు మధ్య బీజేపీ చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తోందని ధ్వజమెత్తారు. ముస్లింల జనాభా ఎంత ఉంటే అంత రిజర్వేషన్లు కల్పించాలని, ముస్లింల పేరు చెప్పి ఆయా వర్గాల మధ్య పంచాయతీ పెట్టవద్దని సూచించారు.గ్రామాల వారీగా ఏ కులంలో ఎంత జనాభా ఉందో ప్రభుత్వం బయటపెట్టాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ఇప్పటి వరకు ప్రభుత్వం బయపెట్టలేదని, దాన్ని కూడా వెంటనే బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. తద్వారా లెక్కలు సరైనవా కావా అన్నది ప్రజలు తేల్చుకోగలుగుతారని తెలిపారు. సర్వే లో పాల్గొని వారికి మరోసారి అవకాశం ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, రీ సర్వేకు సంబంధించి విస్తృతంగా ప్రచారం చేయాలని , టోల్ ఫ్రీ నెంబరులో ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ బీసీల అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిందని, అందులో భాగంగానే బీఆర్ఎస్ పార్టీ పదవుల్లో బీసీలకు 51 శాతం అవకాశాలు కల్పిస్తున్నదని గుర్తు చేశారు. 2014 సమగ్ర కుటుంబ సర్వే ద్వారా తేలిన జనాభా ప్రకారం నిధులు ఖర్చు చేసుకున్నామని చెప్పారు. బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ ఉంటే అభివృద్ధిలో భారత్ ఎప్పుడో అమెరికాను దాటిపోయేదని అభిప్రాయపడ్డారు. తెలంగాణ జాగృతి సంస్థ బీసీలకు న్యాయం కోసం పోరాటం చేస్తుందని, సామాజిక దృక్పథంతో పనిచేస్తున్న
సంస్థ తెలంగాణ జాగృతి అని చెప్పారు. జాగృతి పోరాటాల వల్లనే అసెంబ్లీలో అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు, బతుకమ్మ పండగకు రాష్ట్ర హోదా సాధ్యమయ్యిందని గుర్తు చేశారు.

# తెలంగాణలో ఎమ్మెల్సీ కోడ్

హైదరాబాద్:తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల దరఖాస్తు పక్రియ కొనసాగుతోంది. నూతనంగా దరఖాస్తు చేసే చాన్స్ కూడా కల్పిస్తోంది. దీంతో మీ–సేవా కేంద్రాల దగ్గర భారీగా జనం బారులు తీరుతున్నారు. గత రెండ్రోజుల నుంచి మీ–సేవా సెంటర్ల దగ్గర భారీగా రద్దీ నెలకొంటోంది. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నా కార్డు రాకపోవడంతో వాళ్లలో చాలా మంది మీ–సేవలో తిరిగి దరఖాస్తు చేసుకుంటున్నారు. అయితే ఈ ప్రక్రియ కొంత ఆలస్యం కానుందని సమాచారం. ప్రస్తుతం తెలంగాణలోని పలు జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉంది. మెదక్–నిజామాబాద్–ఆదిలాబాద్–కరీంనగర్ స్థానానికి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక జరగనుంది. అటు మెదక్–నిజామాబాద్–ఆదిలాబాద్–కరీంగనర్‌లో టీచర్ ఎమ్మెల్సీకి నగారా మోగింది. ఫిబ్రవరి 27వ తేదీన పోలింగ్ జరగనుంది. ఎన్నికల కారణంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వచ్చింది. దీంతో ఇది ముగిసేవరకు రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారీ పక్రియ నిలిచిపోనుంది. గ్యాడ్యుయేట్, ఎమ్మెల్సీ ఎలక్షన్ ముగిశాకే నూతన రేషన్ కార్డుల జారీ పక్రియ మొదలవనుందని తెలుస్తోంది. అయితే కార్డుల కోసం దరఖాస్తు పక్రియ మాత్రం కొనసాగుతుందని.. ఇది నిరంతర పక్రియ అని, మీ–సేవా కేంద్రాల్లో అప్లయ్ చేసుకోవాలని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఎప్పటికప్పుడు దరఖాస్తులను పరిశీలించి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని అంటున్నారు.

# కులగణన చేస్తే..రాహుల్ కులం చెబుతారు

**హైదరాబాద్:**ప్రధాని మోడీ బీసీ కాదంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో కాకరేపుతున్నాయి. సీఎం రేవంత్ కామెంట్స్‌కు బీజేపీ నేతలు ధీటుగా బదులిస్తున్నారు. మోడీ కులం గురించి మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీది ఏ కులం, ఏ మతమో చెప్పాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కౌంటర్ ఇచ్చారు. ఈ క్రమంలో బండి సంజయ్ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు.శనివారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. రాహుల్ గాంధీపై బీజేపీ ఎంపీలు బట్టేబాజ్ మాటలు మాట్లాడ్తున్నారని మండిపడ్డారు. దేశం కోసం తూటాలకు బలై ప్రాణ త్యాగం చేసిన గాంధీ కుటుంబ గురించి అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కులానికి అతీతంగా రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వానికి దమ్ముంటే.. దేశ వ్యాప్తంగా కులగణన చేసి బీసీల పట్ల కేంద్రానిది స్టాండ్ ఏందో చెప్పండి.. అప్పుడు రాహుల్ గాంధీ కులం గురించి చెబుతారని సవాల్ విసిరారు. రాహుల్
గాంధీ కులం అడగడం ఎందుకు..? బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా కుల గణన చేయిస్తే.. రాహుల్ గాంధీనే ఆయన కులం ఏదో చెప్తారు. రాహుల్ గాంధీనే సర్వేకి వెళ్ళిన వారికి సంతకం పెట్టి మరీ ఆయన కులం, మతం ఏంటో చెప్తారు. దమ్ముంటే దేశవ్యాప్తంగా కుల గణన చేయండి‘ అని బీజేపీ నేతలకు మహేష్ గౌడ్ ఛాలెంజ్ విసిరారు. ప్రధాని మోడీ బీసీ కాదని.. హాట్ కామెంట్స్ చేశారు. మోడీ పుట్టుకతో బీసీ కాదని.. ఆయన సీఎం అయ్యాక మోడీ కులాన్ని బీసీలో కలిపారని సంచలన వ్యాఖ్యలు చేశారు.

# ఓర్వకల్లుకు ఆనాడే ఉయ్యాలవాడ పేరు ఖరారు

అమరావతి: ఓర్వకల్లు విమానాశ్రయానికి 'ఉయ్యాలవాడ' పేరు అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న డ్రామాలతో ఆయన ప్రచార పిచ్చి పీక్‌కు చేరుకుందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్ రెడ్డి మండిపడ్డారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కర్నూలులోని ఓర్వకల్లు విమానాశ్రయానికి నాలుగేళ్ల క్రితమే నాటి సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం అధికారికంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు పెట్టారని గుర్తు చేశారు. ఈ విషయం కూడా తెలుసుకోకుండా సీఎం చంద్రబాబు ఈ అంశంపై మాజీ సీఎం వైఎస్ జగన్‌పై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు.. రెడ్డి సంఘం ప్రతినిధుల పేరుతో కొందరిని పిలిపించుకుని వారితో ఒక వినతిపత్రం తీసుకున్నారు. సదరు సంఘం ప్రతినిధులు ఓర్వకల్లు ఎయిర్ పోర్ట్‌కు
ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు పెట్టాలని, గతంలో ఈ మేరకు సీఎంగా పనిచేసిన వైఎస్ జగన్ హామీ ఇచ్చి విస్మరించారంటూ చంద్రబాబుకు విన్నవించుకున్నారు. వెంటనే చంద్రబాబు చాలా అన్యాయం జరిగింది.. ఓర్వకల్లు ఎయిర్ పోర్ట్ కు ఉయ్యాలవాడ పేరును పెడతానంటూ హామీ ఇచ్చేశారు. ఇదంతా కూడా నిత్యం చంద్రబాబుకు వంతపాడే ఎల్లో మీడియా పత్రికలో పెద్ద ఎత్తున ప్రచురించారు. నిత్యం వైఎస్ జగన్‌పై బురద చల్లాలనే లక్ష్యంతో పనిచేస్తున్న చంద్రబాబు తాజాగా ఓర్వకల్లు విమానాశ్రయానికి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరు అంటూ చేసిన హంగామా ఆయన దిగజారుడు రాజకీయాలకు అద్దం పడుతోంది. గతంలోనే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఈ ఎయిర్ పోర్ట్‌కు ఉయ్యాలవాడ పేరును ప్రకటించడంతో పాటు, అధికారికంగా ఉత్తర్వులు జారీ జారీ చేసింది. రాష్ట్ర ప్రజలందరికీ ఈ విషయం తెలుసు. మార్చి 25, 2021న ఏపీ సీఎంగా వైఎస్ జగన్ ఓర్వకల్లు ఎయిర్‌పోర్టును జాతికి అంకితం చేస్తూ విమానాశ్రయానికి బ్రిటీష్ వారిపై పోరు సల్పిన మహనీయుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరును పెడుతున్నట్టు బహిరంగ సభలో ప్రకటించారు. దీనిని అన్ని ప్రముఖ మీడియా సంస్థలు ప్రముఖంగా ప్రచురించాయి. అంతేకాకుండా దీనిపై మే 16, 2021న నాటి వైయస్ జగన్ ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఈ మేరకు జీవో ఆర్టీ నెంబర్ 21ని విడుదల చేసింది. వాస్తవానికి రాష్ట్రంలో కేవలం 6 విమానాశ్రయాలుంటే నాలుగోసారి ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబుకి వాటి పేర్లు కూడా తెలియకపోవడం ఆశ్చర్యంగా ఉంది.

స్వాతంత్ర కాంక్షను ప్రజల్లో రగిలించిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పేరును ఓర్వకల్లు విమానాశ్రయంకు పెట్టి నాలుగేళ్లు అయ్యిందని తెలిసి కూడా తెలియనట్లు వ్యవహరించడం చంద్రబాబుకే చెల్లింది. చివరికి తన ప్రచార యావ, వైఎస్ జగన్‌పై విషప్రచారం చేయాలనే ఉద్దేశ్యంతో మహనీయుల పట్ల కూడా అగౌరవంగా వ్యవహరించిన చంద్రబాబు.. ప్రజలకు క్షమాపణ చెప్పాలి. ఎప్పుడైనా జాతికి మార్గదర్శకులుగా వ్యవహరించిన మహనీయుల విషయంలో స్పందించే సమయంలో వాస్తవాలను తెలుసుకుని మాట్లాడాలని, ముఖ్యమంత్రి హోదాకు ఉన్న గౌరవాన్ని దిగజార్చకూడదని సూచిస్తున్నాం అని అన్నారు.

# తుదిదశకు చేరుకున్న మహాకుంభమేళా

**ప్రయాగ్‌రాజ్:** మహాకుంభమేళా తుదిదశకు చేరుకుంటోంది. రోజురోజుకూ భక్తులు భారీగా తరలివచ్చి పుణ్యస్నానాలు చేస్తున్నారు. ఇప్పటికే 50 కోట్లమందికి పైగా గంగానదిలో పుణ్యస్నాన మాచరించినట్లు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం వెల్లడించింది. మరో పదిరోజుల్లో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం ముగియనుండగా.. భక్తుల తాకిడి మాత్రం తగ్గడం లేదు. ప్రయాగ్ రాజ్ వస్తున్న వారితో రోడ్లు కిక్కిరిసి పోతున్నాయి. రైళ్లు కిటకిటలాడుతున్నాయి. ఇటీవల రికార్డు స్థాయిలో 350 కి.మీ. మేర వాహనాలు బారులు తీరిన విషయం తెలిసిందే. జనాలు భారీగా రావడంతో ప్రయాగ్‌రాజ్ సంగమ్ రైల్వేస్టేషన్‌ను మూసివేయాల్సిన పరిస్థితి ఎదురైంది. ఈ నేపథ్యంలో సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వానికి ఓ విజ్ఞప్తి చేశారు. గతంలో కుంభమేళాను 75 రోజులు నిర్వహించిన సందర్భాలున్నాయి. కానీ ఇప్పుడు ఆ గడువు తక్కువగా ఉంది. ప్రస్తుతం ప్రతి ఒక్కరు మహాకుంభమేళాకు వెళ్లాలని అనుకుంటున్నారు. కానీ వెళ్లలేకపోతున్నారు. ప్రభుత్వం ఈ గడువు పెంచాలని యాదవ్ సూచించారు. ప్రతి 12 ఏళ్లకు ఓసారి నిర్వహించే ఈ మహా కుంభమేళా జనవరి 13న మొదలు కాగా.. ఫిబ్రవరి 26 వరకు కొనసాగనుంది. మొత్తం 40 నుంచి 45 కోట్ల మంది రావచ్చని తొలుత అంచనా వేశారు. కానీ, అంచనాలకు మించి భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు వస్తున్నారు. ప్రపంచం నలుమూలల నుంచి నిత్యం సరాసరి కోటిన్నర మంది వస్తుండటం గమనార్హం. జనవరి 29న మౌని అమావాస్య రోజే దాదాపు 8 కోట్ల మంది ప్రయాగ్‌రాజ్‌కు వచ్చినట్లు యూపీ ప్రభుత్వం పేర్కొంది. భక్తుల సంఖ్య 50 కోట్లు దాటడంపై స్పందించిన యూపీ ప్రభుత్వం.. భారత్, చైనా మినహా అన్ని దేశాల జనాభాను ఈ సంఖ్య దాటేసిందని పేర్కొంది. ఇక్కడ స్నానాలు చేసిన వారి సంఖ్య అమెరికా, రష్యా, ఇండోనేసియా, బ్రెజిల్, పాకిస్థాన్, బంగ్లాదేశ్ దేశాల జనాభా కంటే ఎక్కువని తెలిపింది.

# దేశంలో నెంబర్‌వన్‌గా ఉండాలన్నదే చంద్రబాబు లక్ష్యం

**: మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**


అమరావతి,: దేశంలోనే పరిశుభ్రతలో ఏపీ నెంబర్ వన్‌గా ఉండాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యమని ఏపీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు "స్వచ్ఛ ఆంధ్రా – స్వచ్ఛ దివాస్" నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ప్రతి నెలా మూడో శనివారం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఈ కార్యక్రమం జరగాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారని అన్నారు. మన ఇళ్లు, ఇంటి పరిసరాలు, ఊరు పరిశుభ్రంగా ఉంటే దేశం శుభ్రంగా ఉంటుందని తెలిపారు. అధికారులు, కూటమి పార్టీల నేతలు, ప్రజాప్రతినిధులు కలిసి ప్రజలను జాగృతం చేయాలని సూచించారు. గతంలో ఆత్మకూరు నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు తీసిందని అన్నారు. గడిచిన ఐదేళ్లుగా అభివృద్ధి నిలిచిపోయిందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. బలహీనవర్గాల బాలికల గురుకుల పాఠశాలలను 60 మంది పిల్లలతో ప్రారంభించినట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి గుర్తుచేశారు. ఎక్కడా లేని సౌకర్యాలు ఈ పాఠశాలల్లో కల్పించామని చెప్పారు. ప్రభుత్వం రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీని మంజూరు చేసిందన్నారు. రాష్ట్రంలో మంజూరైన రెండింటిలో ఒకటి ఆత్మకూరుకు వచ్చిందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆత్మకూరులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు రూ.29కోట్లు నిధులు మంజూరు చేశాయని ప్రకటించారు. ఆత్మకూరులో వందపడకల ఆస్పత్రిని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేయడానికి మంత్రి సత్యకుమార్ అంగీకరించారని అన్నారు. రెండు జాతీయ రహదారులను కలిపే ఆత్మకూరు – సోమశిల రోడ్డు,
నెల్లూరుపాళెం – వింజమూరు, సంగం – కలిగిరి రోడ్లని అభివృద్ధి చేస్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. రూ.25కోట్లతో ప్రతి పంచాయతీలో సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతుందని స్పష్టం చేశారు. రూ.85కోట్లతో విద్యుత్తు సరఫరాకు అవసరమైన పనులు జరుగుతున్నాయని తెలిపారు. లిఫ్ట్ ఇరిగేషన్ సిస్టంలు పునర్నిర్మాణాలు జరుగుతాయని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేసరికి ఏపీలో రూ.10,50,000 కోట్ల అప్పులున్నాయని అన్నారు. జగన్ ప్రభుత్వంలో స్థానిక సంస్థల నిధులు
రూ.1200కోట్ల మేర స్వాహా చేశారని విమర్శించారు. ఎంపీటీసీలు, సర్పంచులను కూడా మోసం చేశారని ఆరోపించారు. ఎన్ని లక్షల కోట్ల అప్పులున్నా, మెరుగైన పాలన సాగిస్తామని ఉద్ఘాటించారు. ఫైనాన్స్ నిధులను రాజకీయాలకు అతీతంగా పంచాయతీలకు ఇస్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు.

# తప్పుచేసిన వారిని వదిలే ప్రసక్తి లేదు

**గంజాయి సహా మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం**

**రేషన్ బియ్యం అక్రమ రవాణా చేసేవారిపై కఠిన చర్యలు**

**నెల్లూరు పర్యటనలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో సిఎం చంద్రబాబు**



**నెల్లూరు**: రాష్ట్రంలో తప్పు చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గంజాయి సహా మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతున్నట్లు ఆయన చెప్పారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా సహా ఇతర నేరాలకు పాల్పడిన వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. నెల్లూరు జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా కందుకూరు మండలం దూబగుంటలో 'స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్‘ కార్యక్రమానికి హాజరయ్యారు. స్థానికులతో కలిసి పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్‌ను ప్రారంభించి ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛాంధ్రలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 'స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్రలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి. పరిసరాలు శుభ్రంగా ఉండేందుకు అందరూ శ్రమించాలి. ఏపీని స్వచ్ఛాంధ్ర చేయాలని సంకల్పించాం. పరిసరాలు శుభ్రంగా ఉంచేందుకు నెలలో ఒక్కరోజు కేటాయించాలి. స్వచ్ఛమైన ఆలోచనలు చేస్తేనే రాష్ట్రానికి మేలు జరుగుతుంది. నేరస్థుల పట్ల కఠినంగా ఉంటాం. ఆడబిడ్డల జోలికి వచ్చిన వారిని వదిలేది లేదు. గంజాయి ఉత్పత్తి చేస్తే ఉపేక్షించం. గంజాయి రవాణాదారులపై ఉక్కుపాదం మోపుతున్నాం. గత ప్రభుత్వంలో చెత్తపైనా పన్ను వేసి ప్రజలను వేధించారు. ప్రస్తుతం చెత్తను పునర్వినియోగం చేసేందుకు యోచిస్తున్నాం. చెత్త నుంచి
సంపద సృష్టికి ప్రయత్నిస్తున్నాం. ఆంధప్రదేశ్‌ను వైసీపీ ప్రభుత్వం అప్పుల రాష్ట్రంగా మార్చింది. సంపద సృష్టిస్తేనే అభివృద్ధి జరుగుతుంది. ఏపీలో 50 శాతం పచ్చదనం పెంచేందుకు కృషి చేస్తున్నాం. ప్రతినెలా పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. రాష్ట్రంలో 64 లక్షల మందికి రూ.33 వేలకోట్ల పెన్షన్లు ఇస్తున్నాం. గత ఐదేళ్లుగా రోడ్లపై తట్టెడు మట్టి కూడా వైసీపీ సర్కార్ వేయలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రోడ్లపై గుంతలన్నీ పూడ్చి వేశాం. కేవలం 8 నెలల్లోనే ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. దీపం పథకం కింద మహిళలకు ఉచిత సిలిండర్లు ఇస్తున్నాం. ప్రజల కోసం ఇంకా ఎంతో చేయాలని ఉంది. ప్రజలు ఆఫీసుల చుట్టూ తిరిగే పరిస్థితి రాకూడదనే.. వాట్సాప్ గవర్నెన్స్ తీసుకొచ్చాం. సెల్‌ఫోన్ ద్వారానే సేవలు పొందేలా ఏర్పాట్లు చేశాం. ఒక్క మెసేజ్ పెడితే చాలు సర్టిఫికెట్ వచ్చేస్తుంది. యువత ఉద్యోగం చేయడం కాదు.. ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి. ఎన్టీఆర్ హయాంలో మండల వ్యవస్థలు తీసుకువస్తే.. ప్రస్తుతం ప్రజల వద్దకే పాలన మేము తీసుకొచ్చామని' చెప్పారు. కందుకూరులో మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్ ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగించారు.'పట్టణాల్లో 85లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయింది. అక్టోబరు 2 నాటికి చెత్త తొలగించే బాధ్యతను మున్సిపల్‌శాఖకు అప్పగించాం. పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు నెలలో ఒకరోజు కేటాయించాలి. ప్రజలు మంచిగా ఆలోచిస్తే రాష్ట్రానికి తిరుగులేదు. చెత్తను పునర్వినియోగం చేసి.. సంపద సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాం. రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంపునకు చర్యలు తీసుకుంటున్నాం. రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా 64 లక్షల మందికి పింఛన్ ఇస్తున్నాం. ఇబ్బందుల్లో ఉన్న వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. సంపద సృష్టిస్తేనే అభివృద్ధి జరుగుతుంది. నేరస్థుల పట్ల కఠినంగా ఉంటాం. వారి గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తాం. ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే వదిలిపెట్టం‘ అని చంద్రబాబు హెచ్చరించారు. కార్యక్రమంలో మంత్రులు నారాయణ, ఆనం తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య ఆంధ్ర లక్ష్యంగా స్వచ్ఛాంధ్ర

**ప్రతినెలా ఒక్కో ఇతివృత్తంతో స్వచ్ఛతా కార్యక్రమాలు**

**ప్రజల జీవన నాణ్యతకు స్వచ్ఛతా మార్గం..**

**ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి**

**స్వచ్ఛాంధ్రలో జిల్లాను నెం.1గా నిలిపేందుకు కృషిచేయాలి**

**ఈ ఏడాది చివరినాటికి అన్నింటా 100 శాతం మైలురాయిని చేరాలి**

**స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ:**మనం బాగుంటే సమాజం బాగుంటుంది.. సమాజం బాగుంటే మనం బాగుంటాం.. ప్రజల జీవన నాణ్యత పెరగాలంటే స్వచ్ఛతా మార్గం చాలా ముఖ్యమని, ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. నెలలో మూడో శనివారం స్వచ్ఛాంధ్ర–స్వచ్ఛ దివస్ సందర్భంగా ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లిలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. ఇంకుడుగుంతలను పరిశీలించడంతో పాటు ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రం ద్వారా ఉత్పత్తి చేసిన కంపోస్ట్ ఎరువు విక్రయ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత నెల మూడో శనివారం స్వచ్ఛాంధ్ర–స్వచ్ఛ దివస్ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక
కార్యక్రమాలు విజయవంతమయ్యాయని, ఈ నెల మూడో శనివారం కూడా సోర్స్–రిసోర్స్ ఇతివృత్తంతో ప్రతి గ్రామం, ప్రతి వార్డులోనూ స్వచ్ఛతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సోర్స్ వద్దే చెత్తను వేరు చేయడం, దాన్ని సక్రమంగా వినియోగించుకోవడం, చెత్త నుంచి సంపద సృష్టించడంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఇలా చెత్తను సద్వినియోగం చేసుకోవడం ద్వారా లభించే మొత్తాన్ని గ్రామాభివృద్ధికి ఉపయోగించుకోవచ్చన్నారు. సర్క్యులర్ ఎకానమీకి ఇలాంటి వినూత్న చర్యలు చాలా కీలకమన్నారు. తడిచెత్త–పొడి చెత్తను ఇంటివద్దే వేరుచేసి అందించడం వల్ల తడి చెత్తను కంపోస్ట్ పిట్‌లో వేయడం ద్వారా దాదాపు 40 రోజుల్లోనే ఎరువుగా మారుతుందని.. కిలో రూ. 20 చొప్పున విక్రయించే ఈ ఎరువుకు మంచి డిమాండ్ ఉందన్నారు. రైతులు కూడా పెద్దఎత్తున వర్మీకంపోస్ట్‌ను కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి విధానాలను పాటించకుండా చెత్తను ఎక్కడపడితే అక్కడ వేస్తే అది డ్రెయిన్లలోకి చేరడంతో బ్లాక్ అయ్యే ప్రమాదముందన్నారు. భూగర్భ జలాల వృద్ధితో పాటు స్వచ్ఛత కూ దోహదం చేసే ఇంకుడు గుంతలను ప్రతిఒక్కరూ ఏర్పాటు చేసుకోవాలని, గ్రామపంచాయతీలో పేరు నమోదు చేసుకుంటే రూ. 6 వేల మంజూరుతో నరేగా ద్వారా గుంతల నిర్మాణాన్ని పూర్తిచేసుకోవచ్చని అన్నారు. ప్రత్యేక చొరవలో భాగంగా శనివారం జిల్లాలో 1,365 గుంతల నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. మండల, డివిజన్, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు కూడా స్వచ్ఛ దివస్ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని, ఈ ఏడాది చివరినాటికి చెత్త సేకరణ, సరైన విధంగా విభజన, చెత్తనుంచి సంపద సృష్టించడం, పరిసరాల పరిశుభ్రం.. ఇలా ప్రతివిషయంలోనూ 100 శాతం ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో ప్రతినెలా మూడో శనివారం ఒక ఇతివృత్తంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. మన గ్రామం పరిశుభ్రంగా ఉంటే, మన మండలం పరిశుభ్రంగా ఉంటుంది.. మన మండలం పరిశుభ్రంగా ఉంటే మన జిల్లా, ఆపై రాష్ట్రమే స్వచ్ఛతలో దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ లక్ష్మీశ.. స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అలాగే రెడ్డిగూడెంలో జరిగిన స్వచ్ఛ దివస్ కార్యక్రమాల్లో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. ప్రతి ఇంటి నుంచి చెత్తను సేకరిస్తున్న విధానంతో పాటు తడిచెత్త, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరిస్తున్న తీరును పరిశీలించారు. వేర్వేరు బిన్స్‌లో తడిచెత్త, పొడిచెత్త, హాజార్డస్ చెత్తను ఎలావేయాలో.. వాటిని పారిశుద్ధ్య సిబ్బందికి ఎలా అందజేయాలనే విషయాన్ని వివరించారు. నేను నా పరిసరాల పరిశుభ్రతకు రోజూ కొంత సమయం వెచ్చిస్తానని, నా వంతు బాధ్యతగా స్వచ్ఛతా కార్యక్రమాల కోసం శ్రమదానం చేస్తానని, ఆంధ్రప్రదేశ్‌ను స్వచ్ఛాంధ్రగా తీర్చిదిద్దడంలో నా వంతు కృషిచేస్తానంటూ కార్యక్రమంలో పాల్గొన్న వారితో కలెక్టర్ లక్ష్మీశ ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛతా కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్న పారిశుద్ధ్య కార్మికులను సత్కరించారు. రాష్ట్రాన్ని హరితాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దే కార్యక్రమాల్లో భాగంగా కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశుభ్రమైన పరిసరాల వల్ల వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉంటాయని.. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను చేరుకునేందుకు స్వచ్ఛత కూడా కీలకమేనని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీపీవో పి.లావణ్య కుమారి, తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి, ప్రత్యేక అధికారి పి.బాలాజీ కుమార్ పాల్గొన్నారు.



ఉత్తేజిత దినపత్రిక

# అందరి భాగస్వామ్యంతో శుభ్రమైన జిల్లా గా తయారు చేద్దాం-జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాషా

**మన ఊరు, మన ఇల్లు, మన వీధిని శుభ్రంగా ఉంచుకోవాలనే సంకల్పం అందరిలో ఉండాలి**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

. గోనెగండ్ల ఫిబ్రవరి 15 శనివారం మండలంలోని ఫోటో నెం1.ప్రతి ఇంట్లో తడి చెత్త, పొడి చెత్త లను వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందచేయాలి.జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషాన్యూస్ -గోనెగండ్ల :- అందరి భాగస్వామ్యంతో మన జిల్లాను శుభ్రమైన జిల్లా గా తయారు చేసుకుందాం అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.శనివారం గోనెగండ్ల మండల కేంద్రంలో స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఇందులో భాగంగా తొలుత గోనెగండ్ల మండల కేంద్రం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ఎంపిడిఓ కార్యాలయం వరకు నిర్వహించిన "స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర" ర్యాలీ ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించి, ర్యాలీ లో పాల్గొన్నారు.అనంతరం లక్ష్మీ పేట ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో అధికారులతో కలిసి చెత్తను ఊడ్చి కలెక్టర్ శుభ్రం చేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం,జరుగుతోందన్నారు.. ప్రతి నెల ఒక్కొక్క టీంతో ఈ కార్యక్రమం జరుగుతోందన్నారు. తడి చెత్త, పొడి చెత్త లను వేరు చేయడం పై ప్రజల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. చెత్తను బయట పడేయకుండా ప్రతి ఇంట్లో తడి, పొడి చెత్తలను వేరు చేసి సంబంధిత డస్బిన్ లలో వేసి పారిశుధ్య కార్మికులు ఇంటింటికి వచ్చినపుడు అందజేయాలని కలెక్టర్ ప్రజలను కోరారు. తడి, పొడి చెత్తలను వేరు చేస్తేనే ప్రాసెసింగ్ చేయొచ్చన్నారు. సేకరించిన చెత్తను చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల్లో కంపోస్టు, వర్మీ కంపోస్ట్ ఎరువులను తయారు చేసి వాటిని అమ్మి సంపద సృష్టిస్తారన్నారు.. ఈ విధంగా చేయడం ద్వారా మన ద్వారా ఏర్పడిన చెత్తను మనమే సంపద లాగా సృష్టించడం,జరుగుతోందన్నారు.అదే విధంగా వీధులను కూడా శుభ్రంగా ఉంచేలా పంచాయతీ బాధ్యత తీసుకోవాలని, గ్రామస్థులందరూ పరస్పర సహకారంతో తమ గ్రామాలను శుభ్రంగా ఉంచుకునేందుకు సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.




మన ఊరు, మన ఇల్లు, మన వీధిని,శుభ్రంగా,ఉంచుకోవాలనే సంకల్పం ప్రజలలో ఉండాలన్నారు.శుభ్రంగా లేకపోతే వైరస్, బ్యాక్టీరియా ల ద్వారా అంటువ్యాధులు సోకే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు.గ్రామపంచాయతీలో ఆయా వీధుల్లో నివసించే ప్రజలు ఒక చిన్న గ్రూప్ గా ఏర్పడి తమ వీధిని శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి "స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర"కార్యక్రమం ద్వారా రాష్ట్రాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో రాష్ట్రమంతటా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు ... గ్రామమును శుభ్రంగా ఉంచుకోవడానికి ఈ గ్రామ సర్పంచ్ చాలా బాగా పని చేశారని కలెక్టర్ సర్పంచ్ ను అభినందించారు.. గోనెగండ్ల లో పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన ఉందని, మండల కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచి అవార్డులు పొందాలని కలెక్టర్ ప్రోత్సహించారు.అనంతరం క్లాప్ మిత్రా లను కలెక్టర్ శాలువ తో సత్కరించారు. కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, జడ్పీ సీఈఓ నాసరారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, డిపిఓ భాస్కర్, సర్పంచ్ పూజారి హైమవతి, ఎంపీడీవో మణి మంజరి, తహశీల్దార్ కుమార్ స్వామి,సీఐ గంగాధర్,ఏపీఓ అహ్మద్,ఏపిఎం హేమలత,ఏఓ హేమలత, పలు శాఖల అధికారులు,పొదుపు లక్ష్మి గ్రూప్ సభ్యులు,స్థానిక ప్రజా ప్రతినిధులు, తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు,తదితరులు, పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి- కమిషనర్ హరిప్రసాద్

**బేతంచర్ల : ఉత్తేజిత ప్రతినిధి :**



బేతంచర్ల పట్టణంలోని నగర్ పంచాయతీ పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కమిషనర్ హరి ప్రసాద్,అన్నారు శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని వైద్య సిబ్బంది నగర పంచాయతీ కౌన్సిలర్స్ నగర పంచాయతీ సిబ్బంది సచివాలయం సిబ్బంది వివోఏలు నగర పంచాయతి కార్యాలయం నుండి ఆస్పత్రి వరకు ర్యాలీగా వెళ్లి ఈ సందర్భంగా కాలనీ ప్రజలకు తడి చెత్త పొడి చెత్త సేకరించే కార్యక్రమం పై అవగాహన కల్పించారు. మన ఊరు మన గ్రామం పరిశుభ్రత అందరి బాధ్యత అన్నారు.అనంతరం స్థానిక ఆసుపత్రి నందు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు.

# ప్రమాదవశాత్తు మృతి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**5 లక్షల రూపాయల చెక్కును అందించిన ఎమ్మెల్యే**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఫిబ్రవరి 15 :**




నంద్యాల జిల్లా జూపాడుబంగ్లా మండలంలోని తరిగోపుల గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసినట్లు ఎమ్మెల్యే గిత్త జయసూర్య తెలిపారు. శనివారం మండల కేంద్రమైన జూపాడు బంగ్లా లోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నల్లబోతుల బాలస్వామి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు వారి కుటుంబానికి 5 లక్షల రూపాయలు చెక్కును ఎమ్మెల్యే జయసూర్య చేతుల మీదుగా ఆయన సతీమణి నల్లబోతుల జయలక్ష్మికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి సీనియర్ నాయకులు గిరీశ్వరరెడ్డి, జూపాడు బంగ్లా టిడిపి కన్వీనర్ , రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్, నారాయణ రెడ్డి, నాగార్జున రెడ్డి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీలను నిర్వీర్యం చేసిన జగన్

**భూ రీసర్వే పకడ్బందీగా నిర్వహించాలి.**
**అధికారులు సమన్వయంతో పనిచేయాలి**
**స్వచ్ఛ దివస్ లో రోడ్లు శుభ్రం చేసిన ఎమ్మెల్యే**
**ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజా వేదిక**
**నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య.**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఫిబ్రవరి 15**







: గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల భూముల రీ సర్వే కారణంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం మరోసారి సర్వే చేపడుతుందని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. శనివారం మండల కేంద్రమైన జూపాడు బంగ్లాలో ప్రతినెల మూడవ శనివారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు "స్వర్ణ ఆంధ్ర....స్వచ్ఛ దివస్ "లో భాగంగా క్వాటర్స్ లో పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని ఎమ్మెల్యే చీపురు పట్టి రహదారులు శుభ్రం చేస్తూ అందరినీ ఆకట్టుకున్నాడు. అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజా వేదిక కార్యక్రమానికి హాజరయ్యారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు వృద్ధాప్య, వితంతు పెన్షన్, గృహ నిర్మాణం, విద్యుత్ మీటర్, తదితర సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు 84 మంది దరఖాస్తు చేసుకున్నారు. స్పందించిన ఎమ్మెల్యే త్వరత గతిన దరఖాస్తులను పరిశీలించి ప్రజలకు న్యాయం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల సమస్యలను పరిష్కారించేందుకు ప్రజావేదిక ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం గ్రామ సర్పంచులకు నిధులు విడుదల చేయక గ్రామపంచాయతీలను నిర్వీర్యం చేసిందని, నేడు కూటమి ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేసిందని తెలిపారు. గ్రామస్థాయిలో వీఆర్వోలు ,పంచాయతీ కార్యదర్శులు చేసిన తప్పుల వల్ల మండల స్థాయి అధికారులకు చెడ్డ పేరు వస్తుందని మండలంలోని వివిధ ప్రభుత్వ శాఖల చెందిన అధికారులు కలసికట్టుగా సమన్వయంతో పని చేయాలని సూచించారు. కేసీ కాల్వ రైతంగానికి నీరు పుష్కలంగా అందుతుందని త్వరలో కేసీ కాలువ ఫీడర్ ఛానల్ మొదలు పెడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చంద్రశేఖర్ నాయక్, ఎంపీడీవో గోపికృష్ణ, వివిధ ప్రభుత్వ శాఖల

చెందిన అధికారులు టిడిపి సీనియర్ నాయకులు గిరీశ్వర్ రెడ్డి ,రాష్ట్ర యాదవ సంఘం డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్ , గ్రామ సర్పంచ్ బాలన్న తుడిచెర్ల గ్రామ సర్పంచ్ బాల మద్దిలేటి ,టిడిపి నాయకులు జంగాల పెద్దన్న, రవి కుమార్ యాదవ్, బాబు, జూపాడు బంగ్లా, లింగాపురం, పోతులపాడు గ్రామాల మాజీ సర్పంచ్ లు సుధాకర్, వేణుగోపాల్ రెడ్డి ,రవికాంత్ ,కొండ్రెడ్డి మోహన్ రెడ్డి, పిక్కిలి శ్రీనివాసులు, శాలు , రాముడు , శేఖర్ గౌడ్ , స్వామన్న, మన్సూర్ టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రేడియో రైతు దివాస్ కార్యక్రమంలో పాల్గొన్న గుజ్జుల గౌరీశ్వర నాయుడు

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఫిబ్రవరి 15**




దేశంలోని రైతుల కు సలహాలు సూచనలు నూతన వ్యవసాయ పద్ధతులు , నూతల వంగడాల సాగు లో సాంకేతిక పద్ధతులు పై కర్నూలు ఆల్ ఇండియా రేడియో వారిచే నిర్వహించిన రేడియో రైతు దివాస్ కార్యక్రమంలో నందికొట్కూరు కు చెందిన గుజ్జుల గౌరీశ్వర నాయుడు సామాన్య రైతు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న గౌరీశ్వర నాయుడు మాట్లాడుతూ రైతులకు ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి కార్యక్రమాల ద్వారా వ్యవసాయం అభివృద్ధి కోసం నూతన పద్ధతులను పాటించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, ఆల్ ఇండియా రేడియో కర్నూలు స్టేషన్ అధికారులతో పాటు సహచర రైతులు పాల్గొన్నారు. ఇంతటి కార్యక్రమానికి సామాన్య రైతుగా పాల్గొనేందుకు అవకాశం కల్పించిన జిల్లా అధికారులకు ఆల్ ఇండియా రేడియో అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుపతి ,ఉత్తేజిత ప్రతినిధి, ఫిబ్రవరి 15**




తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో ఫిబ్రవరి 19 నుండి 28వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలుజరుగనున్న నేపథ్యంలో శనివారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా జరిగింది.బ్రహ్మోత్సవాల ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి అభిషేకం నిర్వహించారు. ఆ తరువాత ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరిగింది. ఈ సందర్భంగా గర్భాలయం, ధ్వజస్తంభం, ఉప ఆలయాలు, ఆలయ పరిసరాలను శుద్ధి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీ దేవేంద్రబాబు, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వివరాలు :

తేదీ19-02-2025
ఉదయం - ధ్వజారోహణం (మకర లగ్నంలో)రాత్రి - హంస వాహనం
20-02-2025
ఉదయం - సూర్యప్రభ వాహనం
రాత్రి - చంద్రప్రభ వాహనం
21-02-2025
ఉదయం - భూత వాహనం
రాత్రి - సింహ వాహనం
22-02-2025
ఉదయం - మకర వాహనం
రాత్రి - శేష వాహనం
23-02-2025
ఉదయం - తిరుచ్చి ఉత్సవం
రాత్రి - అధికారనంది వాహనం
24-02-2025
ఉదయం - వ్యాఘ్ర వాహనం
రాత్రి - గజ వాహనం
25-02-2025
ఉదయం - కల్పవృక్ష వాహనంరాత్రి - అశ్వ వాహనం
26-02-2025
ఉదయం - రథోత్సవం (భోగితేరు)
రాత్రి - నందివాహనం
27-02-2025
ఉదయం - పురుషామృగవాహనం
సాయంత్రం - కల్యాణోత్సవం,
రాత్రి - తిరుచ్చి ఉత్సవం
28-02-2025
ఉదయం - త్రిశూలస్నానం
సాయంత్రం - ధ్వజావరోహణం,
రాత్రి - రావణాసుర వాహనం

బ్రహ్మోత్సవాలలో ప్రతి రోజూ ఉదయం 7 నుండి 9 గంటల వరకు, తిరిగి రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహనసేవలు జరుగనున్నాయి. ఉత్సవాల సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ప్రతిరోజూ వాహనసేవల ముందు కోలాటాలు, భజన కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు అన్నమయ్య సంకీర్తనలను ఆలపించనున్నారు.

# పార్లమెంట్ ముందుకు ఆర్థిక సర్వే..

పార్లమెంట్‌లో బడ్జెట్ సమర్పించడానికి ముందు 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక సర్వేను 2024-25) కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ఉభయసభల్లో ప్రవేశపెట్టారు.

కేంద్ర బడ్జెట్ సమావేశాలు శుక్రవారం ఉదయం ప్రారంభమయ్యాయి. కేంద్రంలో ఎన్డీయే సర్కార్ మూడోసారి సంపూర్ణ బడ్జెట్ ప్రవేశపెట్టబోతోంది. శనివారం ప్రస్తుత ఆర్థిక సంవత్సర (2025-26) బడ్జెట్‌ను సమర్పించనుంది. ఈ నేపథ్యంలో పార్లమెంట్‌లో బడ్జెట్ సమర్పించడానికి ముందు 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక సర్వేను 2024-25) కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ఉభయసభల్లో ప్రవేశపెట్టారు. ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం అనంతరం ఆమె ఆర్థిక సర్వేను పార్లమెంట్‌కు సమర్పించారు.

గత సంవత్సర కాలంలో దేశ ఆర్థిక పనితీరును.. రాబోయే సంవత్సరంలో ఆర్థికంగా ఎదురయ్యే సవాళ్లను ముందుగానే అంచనా వేసి చెప్పేదే ఆర్థిక సర్వే. ఏటా దీని ఆధారంగానే కేంద్ర బడ్జెట్ రూపకల్పన ఉంటుంది. ఆర్థిక మంత్రిత్వశాఖ రూపొందించే ఈ సర్వే రానున్న రోజుల్లో దేశం ముందున్న సవాళ్లు, వాటిని ఎదుర్కోవడానికి తీసుకోవాల్సిన చర్యలను ముందుగానే అంచనా వేసి పలు సూచనలను చేస్తుంది.

దేశ ఆర్థిక వ్యవస్థ ఏ విధంగా ఉందనే విషయాన్ని స్పష్టంగా తెలియజేస్తుంది. కేవలం దేశ ఆర్థిక పరిస్థితులను తెలియజేయడమే కాకుండా.. ప్రధాన రంగాలైన వ్యవసాయం, పారిశ్రామికోత్పత్తి, మౌలిక సదుపాయాలు, ఎగుమతి దిగుమతులు, విదేశీ మారక నిల్వలు, నగదు చలామణి, ఉద్యోగాలు, ధరల పెరుగుదల వంటి అంశాలను కూడా వివరిస్తుంది. ప్రభుత్వ విధాన నిర్ణయాలు, వాటివల్ల కలుగుతున్న ఫలితాలను కూడా విశ్లేషిస్తుంది. బడ్జెట్‌కు ముందు ఆర్థిక సర్వేను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడం ఎన్నో ఏళ్లుగా ఆనవాయితీగా వస్తోంది. 1950-51 నుంచి యూనియన్ బడ్జెట్ తోపాటు ఆర్థిక సర్వేను పార్లమెంటులో ప్రవేశ పెట్టే వారు. అయితే, 1960వ దశకం నుంచి కేంద్ర బడ్జెట్ సమర్పించడానికి ఒక రోజు ముందు ఆర్థిక సర్వేను పార్లమెంటులో ప్రవేశ పెడుతున్నారు.

# రికార్డు బ్రేక్ చేయనున్న నిర్మలమ్మ

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మరో సరికొత్త రికార్డు సృష్టించబోతున్నారు.

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మరో సరికొత్త రికార్డు సృష్టించబోతున్నారు ప్రస్తుత ఆర్థిక సంవత్సరాని (2025-26)కి సంబంధించిన పూర్తి స్థాయి బడ్జెట్‌ను రేపు నిర్మలమ్మ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్న విషయం తెలిసిందే. వరుసగా ఎనిమిదో సారి కేంద్ర బడ్జెట్‌ను పార్లమెంట్‌కు సమర్పించనున్నారు. తద్వారా వరుసగా ఎనిమిదిసార్లు పార్లమెంటులో కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెట్టిన మంత్రిగా నిర్మలా సీతారామన్ రికార్డు నెలకొల్పనున్నారు.

నిర్మలమ్మ ఇప్పటికే ఒక తాత్కాలిక బడ్జెట్, ఏడు పూర్తిస్థాయి బడ్జెట్‌లు సమర్పించిన విషయం తెలిసిందే. రేపు అంటే ఫిబ్రవరి ఒకటో తేదీన సమర్పించే బడ్జెట్ ఎనిమిదవది. ఈ బడ్జెట్‌తో వరుసగా ఎనిమిదోసారి బడ్జెట్‌ను సమర్పించిన ఆర్థిక మంత్రిగా నిర్మలమ్మ రికార్డు సృష్టించనున్నారు. ఈ బడ్జెట్‌తో మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ 10 బడ్జెట్‌ల రికార్డుకు నిర్మలమ్మ చేరువకానున్నారు. మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ 1959-1964 మధ్య ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలో మొత్తం 6 బడ్జెట్‌లు, 1967-69 మధ్య 4 బడ్జెట్‌లు సమర్పించారు. మాజీ ఆర్థిక మంత్రులు పి చిదంబరం 9 బడ్జెట్‌లు, ప్రణబ్ ముఖర్జీ 8 బడ్జెట్‌లను సమర్పించారు. అయితే, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హయాంలో వరుసగా ఎనిమిది బడ్జెట్‌లను ప్రవేశ పెట్టిన ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ రికార్డు సృష్టించబోతున్నారు. అంతేకాదు మోదీ హయాంలో అత్యధిక బడ్జెట్‌లను సమర్పించిన మంత్రిగా కూడా నిలవనున్నారు. 2019లో నరేంద్రమోదీ సారథ్యంలో రెండో దఫా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి 2019-20 ఆర్థిక సంవత్సరం నుంచి 2023-24 ఆర్థిక సంవత్సరం వరకూ వరుసగా ఐదు పూర్తి స్థాయి బడ్జెట్లను

కేంద్ర ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు. గతేడాది సార్వత్రిక ఎన్నికల

నేపథ్యంలో తాత్కాలిక బడ్జెట్ పార్లమెంటుకు సమర్పించారు. ఆ తర్వాత లోక్‌సభ ఎన్నికల అనంతరం 2024-25కి సంబంధించిన పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. వరుసగా ఏడవ సారి బడ్జెట్‌ను పార్లమెంట్‌కు సమర్పించారు. ఇప్పుడు ఎనిమిదోసారి బడ్జెట్ ప్రవేశపెట్టి రికార్డు నెలకొల్పనున్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం..

సంచలనం సృష్టించిన తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై దర్యాప్తు కొనసాగుతోంది. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రతిపక్ష నాయకులు, అధికారులు, సినీ ప్రముఖులు, వ్యాపారుల ఫోన్లు ట్యాపింగ్ చేశారనేది ప్రధాన ఆరోపణ. ఈ కేసులో పలువురు పోలీస్ అధికారులను సీఐడీ అరెస్ట్ చేసింది. అయితే, ఈ కేసులో ఆధారాలను మాయం చేశారని చెబుతున్నారు. ఇప్పటికే ఫోన్ల ట్యాపింగ్ కేసు విచారణ ఎన్నాళ్లు సాగుతుందని న్యాయస్థానం కూడా ప్రశ్నించింది. ఈ క్రమంలో రిమాండ్ ఖైదీగా చంచల్‌గూడ జైలులో ఉన్న దుగ్యాల ప్రణీత్‌రావు రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై నిర్ణయం తీసుకుంది.

ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుల్లో ఒకరైన మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావుకు కోర్టులో ఊరట దక్కింది. నాంపల్లి కోర్టు ఆయనకు శుక్రవారం నాడు బెయిల్ మంజూరు చేసింది. ప్రణీత్‌రావు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై పలు దఫాలుగా విచారణ చేపట్టిన నాంపల్లి సెషన్స్ కోర్టు న్యాయమూర్తి..



ఎట్టకేలకు రెగ్యూలర్ బెయిల్ మంజూరు చేస్తూ తీర్పును వెలువరించారు. కాగా, సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు ఏ2గా ఉన్న విషయం తెలిసిందే. ఆయన ప్రస్తుతం రిమాండ్ ఖైదీగా చంచల్‌గూడ జైలులో ఉన్నారు.

రెగ్యులర్ బెయిల్ కోసం ఫిబ్రవరి 11న ఆయన తరఫున లాయర్ ఉమామహేశ్వరరావు 1వ అదనపు జిల్లా కోర్టులో వాదనలు పూర్తి చేశారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాంబశివారెడ్డి విచారణకు హాజరుకాకపోవడంతో పీపీ వాదనల కోసం జడ్జి రమాకాంత్ విచారణను గురువారానికి వాయిదా వేశారు. గురువారం పీపీ వాదనలు అనంతరం తీర్పును రిజర్వ్ చేసిన న్యాయమూర్తి.. శుక్రవారం ఉదయం నిర్ణయం వెలువరించారు. ఇప్పటికే ఈ కేసులో నిందితులుగా ఉన్న స్పెషల్ ఇంటెలిజెన్స్ అదనపు ఎస్పీ తిరుపతన్న, ప్రభాకర రావు, భుజంగ రావుకు ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా మధ్యంతర బెయిల్ మంజూరైంది.

ప్రణీత్‌రావు తరపు లాయర్ వాదనలు విని పిస్తూ.. భుజంగరావుకు బెయిల్ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. మధ్యంతర బెయిల్ గడువును హైకోర్టు సైతం పొడిగించదని, అనంతరం రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసిందని వివరించారు. విచారణ పూర్తి కాలేదని పోలీస్ అధికారులు కౌంటర్ అఫిడవిట్‌లో పేర్కొన్నప్పటికీ పీపీ వాదనల్ని హైకోర్టు తిరస్కరించిందని వివరించారు. 90 రోజులు రిమాండ్ ఖైదీగా పూర్తిచేసుకున్న తర్వాత 167 సీర్పీసీ కింద ప్రణీత్‌రావు దాఖలు చేసిన మ్యాండేటరీ (తప్పనిసరిగా) బెయిల్‌ను 14వ అడిషినల్ చీఫ్ జ్యుడీషియల్ మెజిస్టేట్ కోర్టు కొట్టివేసిందని తెలిపారు.. అలాగే, తిరుపతన్నకు సుప్రీంకోర్టు, రాధాకిషన్‌రావుకు హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ ఇచ్చిందని, దాదాపు ఏడాదిగా చంచల్‌గూడా జైలులో రిమాండ్‌ఖైదీగా ఉన్న ప్రణీత్‌రావుకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేయాలని కోరడంతో వాదనలను పరిగణనలోకి తీసుకుని రెగ్యులర్ బెయిల్ ఇచ్చింది.



## హైదరాబాద్‌లో 7 కొత్త ఫ్లైఓవర్లు..

హైదరాబాద్‌ను విశ్వనగరంగా అభివృద్ధి చేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ అన్ని విధాలుగా కృషి చేస్తోంది. ఈ క్రమంలోనే.. పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఈ మేరకు.. నానక్‌రామ్‌గూడలోని హెచ్ఎండీఏ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కోర్ అర్బన్ అభివృద్ధి అంశాలను సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు.

తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ అయిన హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ లోపలి ఏరియా మొత్తాన్నీ అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు.. నగరవాసులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలని అధికారులకు రేవంత్ రెడ్డి సూచించారు. చెప్పారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన డ్రోన్ సర్వేను కోర్ అర్బన్ ఏరియా అంతటా నిర్వహించాలని తెలిపారు.

ఈ సమావేశంలోనే.. నగరంలో కొత్తగా మరో 7 ఫ్లైఓవర్లు నిర్మించాలన్న ప్రతిపాదనలకు సీఎం రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా అధికారులకు రేవంత్ రెడ్డి పలు సూచనలు చేశారు. ప్రస్తుత, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఎలాంటి అంతరాయం లేకుండా మౌలిక సదుపాయాలు కల్పించేందుకు వీలుగా హైదరాబాద్ నగరంలో గృహాలు, మంచినీటి సరఫరా, విద్యుత్ సౌకర్యం, మురుగునీటి వ్యవస్థకు సంబంధించి పూర్తి వివరాలు సేకరించాలని సీఎం సూచించారు.

గ్రేటర్ హైదరాబాద్‌లో ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైతే గూగుల్ సాంకేతిక సహకారాన్ని తీసుకుని వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. కోర్ అర్బన్ ప్రాంతంలో చెరువుల పునరుద్ధరణ, నాలాల విస్తరణకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రధానమైన మరో 7 కూడళ్లలో ఫ్లై ఓవర్ నిర్మాణాలు చేపట్టేందుకు వీలుగా భూసేకరణ, ఇతర పనులను పూర్తి చేసి, వీలైనంత త్వరగా టెండర్లు పిలవాలని తెలిపారు.

ఈ సమావేశంలో మౌలిక సదుపాయాల సలహాదారు శ్రీనివాసరాజు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఇలాంబర్తితో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయంతో.. అటు కొత్త ఫ్లైఓవర్లు నిర్మించే ప్రాంతాల్లోని ప్రజలకు ట్రాఫిక్ బెడద తగ్గటమే కాకుండా.. జర్నీ సమయం కూడా కలిసొచ్చే అవకాశం ఉంది. ఇక.. ఓఆర్ఆర్ లోపలి ప్రాంతాన్నంత అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయటం వల్ల.. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెరగటంతో పాటు.. రియల్ ఎస్టేట్ రంగం కూడా మరింతగా పుంజుకునే అవకాశం ఉందని విశ్లేషకులు చెప్తున్నారు.

## బ్రహ్మానందం ఇలా మాట్లాడారా..?



హాస్య బ్రహ్మగా గుర్తింపు తెచ్చుకున్న నటుడు బ్రహ్మానందం తాజాగా ఓ యూట్యూబ్ ఛానెల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ ఇంటర్వ్యూలో ఆయన ఓ సందర్భంలో రాజకీయ నాయకుల ప్రస్తావన తీసుకొచ్చారు. నాయకుడు ఎలా కుర్రాళ్లను రెచ్చగొట్టి తాను మాత్రం కూల్‌గా ఉంటాడో చెప్పుకొచ్చారు. చంద్రుడు తన వెన్నెల ఉపన్యాసాలతో సముద్రాని రెచ్చగొడతాడంటూ ఆయన అందమైన పోలికను ప్రస్తావించారు. అయితే బ్రహ్మానందం కేసీఆర్ ఫ్యామిలీని ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారంటూ సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు.

బ్రహ్మానందం.. ఈ పేరు వినగానే తెలుగు వారి ముఖాలు ఆనందంతో విచ్చుకుంటాయి. సినిమాల్లో కామెడీతో ఆయన ఎంత ఫేమస్ అయ్యారో.. ఇప్పుడు సినిమాలు తగ్గించిన తర్వాత కూడా ఈ మీమ్స్ గాడ్ సోషల్ మీడియా ద్వారా ప్రతి రోజూ తెలుగు వారిని నవ్విస్తూనే ఉన్నాడు. తెలుగు ప్రజల జీవితాలో విడదీయరాని అనుబంధం ఏర్పర్చుకున్న బ్రహ్మానందం తాజాగా ఓ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రాజకీయ నాయకుల గురించి చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి.

'కేసీఆర్ ఫ్యామిలీ గురించి బ్రహ్మానందం మాటల్లో' అనే క్యాప్షన్‌తో 14 సెకన్ల నిడివి ఉన్న ఓ వీడియోను ఖట్టర్ కాంగ్రెస్ అనే ఎక్స్ పేజీలో ఫిబ్రవరి 14న పోస్టు చేశారు. 'రాజకీయ నాయకుడు వచ్చేసి ఉపన్యాసం ఇచ్చేస్తే మనోళ్లందరూ వెళ్లిపోయి.. కుర్రాళ్లందరూ తగలబెట్టేసి.. అది చేసి ఇది చేసి.. కిరసనాయిలు పోసేసి.. వాళ్లను అలా రెచ్చగొడతాడు. వాడు మాత్రం వాడి పొజిషన్, వాడి చుట్టూ మంత్రుల పొజిషన్‌తో హ్యాపీగా ఉంటాడు' అంటూ బ్రహ్మానందం మాట్లాడటాన్ని ఈ వీడియోలో చూడొచ్చు. దీనిపైన ప్లే అవుతున్న వీడియోలో ఒంటిపై పెట్రోల్ పోసుకొని కాల్చుకున్న శ్రీకాంతా చారిని, కేసీఆర్‌ను, ఆయన కుటుంబ సభ్యులను చూడొచ్చు.

కాపలా కుక్క అనే ఎక్స్ ఖాతా నుంచి కూడ 'మా దొంగ డ్రామడు మరియు అగ్గిపెట్టె హరిష్ ల గురించి బాగా చెప్పాడు..!' అనే క్యాప్షన్‌తో ఫిబ్రవరి 14న ఈ వీడియోను పోస్టు చేశారు.

బ్రహ్మానందం ఏ సందర్భంలో ఈ వ్యాఖ్యలు చేశారు.. ఎవరిని ఉద్దేశించి ఇలా మాట్లాడారు అనేది తెలుసుకోవడం కోసం సజగ్ టీమ్ ప్రయత్నించింది. దీని కోసం యూట్యూబ్‌లో బ్రహ్మానందం అని ఇంగ్లీష్‌లో సెర్చ్ చేయగా.. 'రా టాక్స్ విత్ వీకే' అనే ఛానెల్‌కు బ్రహ్మానందం ఇచ్చిన ఇంటర్వ్యూ కనిపించింది. 1 గంట 27 నిమిషాలకుపైగా ఉన్న ఈ ఇంటర్వ్యూలో చాలా అంశాల గురించి బ్రహ్మానందం మాట్లాడారు. బ్రహ్మానందాన్ని ఇంటర్వ్యూ చేసిన వంశీ.. తమ వ్యూయర్స్‌లో ఎక్కువ మంది 15 నుంచి 30 ఏళ్ల మధ్య వయస్కులు ఉన్నారని.. వారి కోసం ఏదైనా సలహా ఇవ్వాలని కోరతాడు. ఈ వీడియోలో 1 గంట 1 నిమిషం తర్వాత ఈ భాగాన్ని చూడొచ్చు. దానికి బ్రహ్మానందం బదులిస్తూ.. సలహాలు ఇవ్వడమనేది బేసిక్‌గా మానేయాలన్నా రు. ఆ తర్వాత ఆయన మాట్లాడుతూ.. 15–30 ఏళ్ల మధ్య వాళ్లు వినడం లేదు.. వాళ్లు వేరే ఆలోచనలో ఉంటున్నారంటూ నీ అసమర్థతను నువ్వు పెంచి పోషించడం కంటే.. వాళ్లకు అర్థమయ్యేటట్టు చెప్పాలి. అప్పుడు వాళ్లు వినడమా వినకపోవడమా అనేది నీ సక్సెస్ రేట్‌ను బట్టి ఉంటుంది. చెప్పేది అందంగా చెప్పాలి అంటూ మాట్లాడారు.

ఈ క్రమంలోనే రాజకీయ నాయకుడి ప్రస్తావన తీసుకొచ్చిన బ్రహ్మానందం.. "చంద్రుడు తన వెన్నెల ఉపన్యాసాలతో సముద్ర తరంగాలను రెచ్చగొడతాడు. కానీ తను మాత్రం తన తారలను చుట్టూ పెట్టుకొని ఆనందంగా ఉంటాడు. రాజకీయ నాయకుడు ఒక ఉపన్యాసం ఇస్తే.. కుర్రాళ్లు రెచ్చిపోయి తగలబెట్టేసి అది చేసి ఇది చేసి.. కిరసనాయిలు పోసుకొని.. వాళ్లను అలా రెచ్చగొడతాడు. వాడు మాత్రం మంత్రులతో హ్యాపీగా ఉంటాడు" అని మాట్లాడారు.

దీనికి ఇంటర్వ్యూ చేసిన వ్యక్తి అబ్బా అంటే.. 'అబ్బా ఆహ్.. అన్నావ్ కదా.. ఈ రెండు ఎక్స్‌ప్రెషన్లను వాళ్ల నుంచి ఎక్స్‌పెక్ట్ చేయొచ్చు. వాళ్లను మనం ఎడ్యుకేట్ చేయగలిగితే కొందరైనా వినేటట్టు చేయొచ్చు. వాళ్లు వినేటట్టు, కన్విన్స్ అయ్యేట్టు చెప్పలేకపోవడం మన అసమర్థత కానీ.. వాళ్లు వినడం లేదని వాళ్ల మీద తోయడం అనేది మన చేతగానితనం 'అని బ్రహ్మానందం వ్యాఖ్యానించారు. ఇదంతా వదిలేసి కేవలం రాజకీయ నాయకుడు ఉపన్యాసం ఇస్తే.. కుర్రాళ్లు రెచ్చిపోయి.. అనే పార్ట్‌ను మాత్రమే కట్ చేసి కేసీఆర్‌ను ఆయన ఫ్యామిలీని టార్గెట్ చేసేలా పోస్టు చేస్తున్నారు.

దీంతో బీఆర్ఎస్ శ్రేణులు కూడా అప్రమత్తమై.. గతంలో కేసీఆర్ గురించి బ్రహ్మానందం పాజిటివ్‌గా, గొప్పగా మాట్లాడిన వీడియోలను పోస్టు చేస్తూ కౌంటర్లు ఇస్తున్నారు.

## హైదరాబాద్‌వాసులకు తాగునీటి సరఫరా బంద్..

హైదరాబాద్ నగరవాసులకు వాటర్ అలర్ట్. సోమవారం (ఫిబ్రవరి 17న) రోజున హైదరాబాద్‌లోని చాలా ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని.. జలమండలి ప్రకటించింది. సోమవారం ఉదయం ఆరు గంటల నుంచి 24 గంటల పాటు తాగు నీటి సరఫరాకు అంతరాయం కలుగనుందని ప్రకటించారు. మళ్లీ ఫిబ్రవరి 18న తిరిగి నీటి సరఫరాను పునరుద్ధరించనున్నట్టు అధికారులు స్పష్టం చేశారు. కాగా.. ప్రభావిత ప్రాంత ప్రజలు ముందుగానే ప్రత్యామ్నయాలు చూసుకోవాలని సూచించారు.

హైదరాబాద్ నగరవాసులకు బిగ్ అలర్ట్. నగరంలోని పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడనుందంటూ నగరవాసులకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు అలర్ట్ జారీ చేసింది. ప్రజలు ముందే తాగు నీటి కోసం ఏర్పాట్లు చేసుకోవాలని సూచించింది. నగరంలోని చాలా ప్రాంతాల్లో సోమవారం (ఫిబ్రవరి 17) రోజున ఉదయం నుంచి 24 గంటల పాటు తాగునీటి సరఫరాకు అంతరాయం కలగనున్నట్లు ప్రకటించింది. కొండపాక పంపింగ్ స్టేషన్‌లో కీలకమైన వాల్వ్‌లను మార్చేందుకు వీలుగా.. ఫిబ్రవరి 17న ఉదయం 6 గంటల నుంచి నీటి సరఫరా నిలిపివేయనున్నట్లు హైదరాబాద్ జలమండలి శుక్రవారం (ఫిబ్రవరి 14న) ప్రకటనలో తెలిపింది.

కొండపాక పంపింగ్ స్టేషన్ వద్ద 3000 ఎంఎం దయా ఎమ్ఎస్ పంపింగ్ మెయిన్‌పై 900 ఎంఎం దయా బీఎఫ్, ఎన్ఆర్వీ వాల్వ్‌లను హైదరాబాద్ జలమండలి ఏర్పాటు చేస్తుంది. ఈ క్రమంలో హైదరాబాద్ నగరంలో తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు ప్రకటించింది.

తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడే ప్రాంతాలివే..

కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, మూసాపేట్, భరత్‌నగర్, బోరబండ, మోతీనగర్, సనత్‌నగర్, ఎస్సార్ నగర్, ఎర్రగడ్డ, వెంగళ్‌రావ్ నగర్, ఎల్లారెడ్డిగూడ, బంజారాహిల్స్, సోమాజిగూడ, ఫతేనగర్, భాగ్యనగర్, వివేకానందనగర్, ఎల్లమ్మబండ, గాయత్రినగర్, బాబానగర్, బాలాజీపేట, హస్మత్‌పేట్ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని అధికారులు ప్రకటించారు.

ఇక.. చింతల్, సుచిత్ర, జీడిమెట్ల, షాపూర్‌నగర్, గాజులరామారం, సూరారం, ఆదర్శనగర్, భగత్‌సింగ్ నగర్, జగద్గిరిగుట్ట, అల్వాల్, ఫాదర్ బాలయ్యనగర్, వెంకటాపురం, మచ్చబొల్లారం, డిఫెన్స్ కాలనీ, వాజ్‌పైనగర్, యాప్రాల్, చాణిక్యపురి, గౌతంనగర్, సాయినాథపురంలోనూ నీటి సరఫరా 24 గంటల పాటు నిలిచిపోనున్నట్టు తెలిపారు.

చర్లపల్లి, సాయిబాబానగర్, రాధిక, కొండాపూర్, డోయన్స్, మాదాపూర్‌లో కొంత భాగం, హఫీజ్‌పేట, మియాపూర్, కొంపల్లి, గుండ్లపోచంపల్లి, తూముకుంట, జవహర్‌నగర్, దమ్మాయిగూడ, నాగారం, నిజాంపేట్, బాచుపల్లి, ప్రగతినగర్, గండిమైసమ్మ, తెల్లాపూర్, బోల్లారం, ఎంఈఎస్, త్రిశూల్ లైన్స్, గన్‌రాక్, హాకిమ్‌పేట్ ఎయిర్ ఫోర్స్, సికింద్రాబాద్ కంటోన్మెంట్, బీబీనగర్.. ప్రాంతాల్లో కూడా తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని పేర్కొన్నారు. నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడే సమయంలో తాగునీటి కోసం ముందుగానే ఆయా ప్రాంతాల ప్రజలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని హైదరాబాద్ జలమండలి సూచించింది. ఫిబ్రవరి 18 మంగళవారం ఉదయం 6 గంటలకు తాగునీటి సరఫరా తిరిగి పునరుద్ధరించనున్నట్టు జలమండలి అధికారులు స్పష్టం చేశారు.

## 4 రోజులుగా ఇంటి ముందే తండ్రి మృతదేహం

ప్రస్తుతం అవి డబ్బు సంబంధాలుగా మారిపోయాయి. డబ్బే ప్రధానం అనుకంటూ కన్నవాళ్లను కూడా ఇంటి నుంచి గెంటేస్తున్నారు. పిల్లలే ప్రపంచంగా బతికి.. ఎన్నో కష్టాలను ఓర్చుకుని వారిని ప్రయోజకులను చేస్తే పెద్దయ్యాక గుండెల మీద తన్ని వెళ్లిపోతున్నారు. ఆస్తుల కోసం కన్న తల్లిదండ్రులనే వదిలేస్తున్నారు. తాజాగా, తండ్రి చనిపోయిన నాలుగు రోజులైనా ఆస్తుల కోసం అంత్యక్రియులను నిర్వహించకుండా అన్నాచెల్లెళ్లు గొడవపడ్డారు. తండ్రి మృతదేహాన్ని అలా వదిలేయడం అందరి హృదయాల్ని కలచివేసింది. అత్యంత అమానవీయ ఈ ఘటన అమానవీయ ఘటన జనగామ జిల్లా కొడకండ్లలో చోటు చేసుకుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏడునూతలకు చెందిన వెలికట్టే యాదగిరి (60)కి ఇద్దరు భార్యలు కాగా.. వీరికి ముగ్గురు పిల్లలు మొదటి భార్య రేణుకకు ఒక కొడుకు రమేశ్, రెండో భార్య పద్మకు కొడుకు, కూతురు ఉపేందర్, శోభ. యాదగిరికి మొత్తం 15 ఎకరాల భూమి ఉండగా.. ఇద్దరు కొడుకులకు ఐదెకరాల చొప్పున రిజిస్ట్రేషన్ చేశారు. మిగతా ఐదెకరాల్లో మూడు ఎకరాలు కుమార్తె శోభకు కట్నంగా ఇచ్చి వివాహం చేశారు. మిగి లిన రెండెకరాలు రెండో భార్య పద్మ పేరిట రాశారు. ఈ అయితే, రెండు సంవత్సరాల కిందట రెండో భార్య కొడుకు ఉపేందర్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో అతడి పేరిట ఉన్న ఐదెకరాల పొలం అమ్మేసి.. ఆ డబ్బుతో హైదరాబాద్‌లో కూతురు శోభకు ఇల్లు కొనిపెట్టాడు. అప్పటి నుంచి యాదగిరి, రెండో భార్య పద్మ.. కుమార్తె దగ్గరే ఉంటున్నారు. కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న యాదగిరి ఫిబ్రవరి 10న హైదరాబాద్‌లో మృతిచెందారు. అంత్యక్రి యల కోసం మృతదేహాన్ని స్వగ్రామం ఏడునూతలకు తీసుకెళ్లిన పద్మ, శోభలు.. పెద్ద భార్య కుమారుడు రమేశ్ ఇంటి వద్ద ఉంచారు. అయితే,. ఆస్తుల పంపకాల్లో తనకు అన్యాయం జరిగిందని.. తండ్రికి తాను కొరివి పెట్టాలంటే చిన్నమ్మ పేరిట ఉన్న రెండెకరాలు రాసివ్వా లని కుమారుడు పంచాయతీ పెట్టాడు. ఆ భూమిని ఇచ్చేది లేదని ఆమె పట్టుబట్టడంతో నాలుగు రోజులుగా ఇంటి ముందే మృతదేహం ఉండిపోయింది. పెద్దలు నచ్చచెప్పినా అన్నకు తన తల్లి పేరిట ఉన్న భూమిని రిజిస్ట్రేషన్ చేసేది లేదని శోభ భీష్మించుకు కూర్చుంది. దీంతో వివాదం తిరిగి మొదటికి వచ్చింది. ఈ విషయం తెలిసిన స్థానిక తహసీల్దార్ చంద్రమోహన్, కొడకండ్ల, పాలకుర్తి ఎస్సైలు రాజు, లింగారెడ్డి ఏడునూతలకు వెళ్తే బంధువులు వారిని అడ్డుకున్నారు. అక్కడ నుంచి అధికారులు వెళ్లిపోవాలని ధర్నాకు దిగారు. చివరకు ఈ విషయాన్ని జనగామ కలెక్టరుకు తహసీల్దార్ సమాచారం ఇవ్వడంతో ఆయన రంగంలోకి దిగారు. కలెక్టరు ఆదేశాల ప్రకారం ఇరు పక్షాలకు చెందిన పెద్దలతో పోలీసులు, అధికారులు చర్చించి.. సయోధ్య కుదిర్చారు. పద్మ పేరిట ఉన్న పొలంలో సగం 1.10 ఎకరాలను రమేశ్‌కు ఇవ్వడానికి ఒప్పించారు. దీంతో గురువారం రాత్రి 8 గంటలకు పంచాయతీ తేలింది. రమేశ్ పేరిట భూమిని రిజిస్ట్రేషన్ చేయడంతో తండ్రి మృతదేహానికి కర్మకాండలు నిర్వహించారు.

## సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో కనిపించవు!

హైదరాబాద్‌లో ఫ్లైఓవర్లు, కొత్త నిర్మాణాల పుణ్యమా అని కొన్ని జంక్షన్లు గుర్తుపట్టలేనంతగా మారిపోతున్నాయి. పదేళ్ల కిందట ఎల్బీనగర్ వచ్చినవారు.. ఇప్పుడు చూస్తే గుర్తుపట్టలేరు. ఇక, నగరానికి తలమానికంగా ఉన్న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ రూపురేఖలు కూడా మారిపోతున్నాయి. ఆధునికీకరణ పనుల్లో భాగంగా ఐకానిక్ భవనాన్ని కూల్చివేశారు. దీంతో ఇది గతించిన చరిత్రగా మిగిలిపోయింది. ఈ భవనం 1951లో నిజాం శైలి ఉట్టిపడేలా నిర్మించింది. కోటను పోలి ఉండే ఈ భవనం ఇక చూడలేం.



సికింద్రాబాద్ అంటే గుర్తుకు వచ్చేది రైల్వే స్టేషన్ భవన నమూనా. నగరానికి తలమానికంగా ఉన్న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ భవనాలను ఆధునికీకరణ పనుల్లో భాగంగా కూల్చివేశారు. దీంతో నాటి కళాసంస్కృతికి చిహ్నంగా నిలిచిన ఈ కట్టడం గత స్మృతిగా మిగిలింది. వందేళ్లకుపైగా చరిత్ర కలిసి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ పనుల కోసం పురాతన కట్టడాలను కూల్చి వేస్తున్నారు. 1874లో అప్పటి నిజాం పాలకుడు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను నిర్మించారు. ఇది 1916 వరకు నిజాం గ్యారెంటెడ్ స్టేట్ రైల్వే (ఎన్‌జీఎస్‌ఆర్)కు ప్రధాన కేంద్రంగా ఉండేది. కానీ, స్వాతంత్ర్యం అనంతరం 1951లో ఎన్జీఎస్‌ఆర్‌ను జాతీయం చేయడంతో భారతీయ రైల్వేలో సికింద్రాబాద్ స్టేషన్ భాగమైంది. దీంతో 1952లో ఈ రైల్వే స్టేషన్ ప్రధాన భవనాన్ని ప్రభుత్వం నిర్మించింది.

నిజాం ఆర్కిటెక్చర్‌కు అనుగుణంగా కోటను పోలి ఉండేలా పోర్టుకు డిజైన్ చేశారు. అభివృద్ధిలో భాగంగా దీనిని కూల్చివేసి.. ఆధునిక హంగులతో కొత్త భవనం నిర్మించనున్నారు. శరవేగంగా పనులు జరుగుతున్న నేపథ్యంలో వీలైనంత త్వరగా కొత్త భవనాన్ని నిర్మించేందుకు కృషి చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. రైళ్ల రాకపోకలకు ఎలాంటి అంతరాయం లేకుండా దశలవారీగా రైల్వే స్టేషన్ ఆధునీకరణ ప్రాజెక్టును ప్రారంభించారు. దాదాపు రూ.700 కోట్ల అంచనాతో రాబోయే 40 ఏళ్ల వరకు ప్రయాణికుల అవసరాలకు సరిపడేలా మౌలిక వసతులతో విమానాశ్రయం తరహాలో రైల్వే స్టేషన్ అభివృద్ధి చేస్తున్నారు.

ఆధునిక సౌకర్యాలు, టెక్నాలజీతో ప్రయాణీకులకు మెరుగైన సేవలు అందజేడమే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నామని దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. ఇందుకు మాస్టర్ ప్లాన్ రూపొందించి.. ఉత్తరం, దక్షిణం వైపున జిం3 ఐకానిక్ స్టేషన్ భవనాలను నిర్మిస్తున్నారు. రిటైల్ దుకాణాలు, రెస్టారెంట్లు, ఎంటర్‌టెయిన్‌మెంట్ వంటివి ఉంటాయి. స్టేషన్‌కు ఇరువైలా రెండు ట్రావెలేటర్లు, రెండు నడక మార్గాలు, స్టేషన్‌లోపలికి ప్రయాణికులు వచ్చేందుకు 26 లిఫ్టులు, 32 ఎస్కలేటర్లు, విశాలమైన రెండు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, ఒక స్కైవేను నిర్మిస్తున్నారు.

## రేషన్ కార్డు వారందరికీ లబ్ది..!



రేషన్ కార్డులు ఉన్నవారందరికీ సన్నబియ్యం పంపిణీ చేసేందుకు చకచకా ఏర్పాట్లు చేస్తోంది పౌరసరఫరా శాఖ. ఉగాది పండుగ సందర్భంగా.. సన్నబియ్యం పంపిణీ చేసే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించేలా ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు.. పంపిణీ చేసేందుకు సన్నబియ్యాన్ని ఇప్పటికే సమకూర్చినట్టు పౌరసరఫరాల శాఖ తెలిపింది.

తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి సర్కార్ మరో పండుగలాంటి శుభవార్త వినిపించనుంది. ఉగాది పండుగ సందర్భంగా ప్రభుత్వం కానుక అందించనుంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి సర్కార్ ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తోంది. కాగా.. జనవరి 26న రిపబ్లిక్ డే సందర్భంగా.. కొత్త రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ప్రారంభించిన రేవంత్ రెడ్డి సర్కార్.. ఇప్పుడు మరో హామీని అమలు చేసేందుకు సిద్ధమవుతోంది. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం.. రేషన్ కార్డు ఉన్నవారందరికీ.. సన్నబియ్యం పంపిణీ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కాగా.. ఉగాది పండుగ నుంచే సన్నబియ్యం పంపిణీ చేసేందుకు అధికారులు చక చకా ఏర్పాట్లు చేస్తున్నారు.

ఇందుకు గానూ.. 4.59 లక్షల మెట్రిక్ టన్నుల సన్నబియ్యాన్ని సిద్ధం చేసినట్టు పౌరసరఫరాల శాఖ తెలిపింది. దీంతో.. ఉగాది పండుగ సందర్భంగా.. రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేసే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించే అవకాశం కనిపిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా.. ఒక్కొక్కరికి 6 కేజీల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేయనుంది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. సంక్రాంతి పండుగకే సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించాలని భావించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. పలు కారణాల వల్ల వాయిదా వేసింది. కాగా.. ఇప్పుడు ఉగాది పండుగ కానుకగా రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్టు తెలుస్తోంది.

ఇదిలా ఉంటే.. రేవంత్ రెడ్డి సర్కార్ కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను ప్రారంభించగా.. అది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని ప్రభుత్వం చెప్తోంది. అయితే.. ప్రభుత్వం పంపిణీ చేయనున్న ఈ సన్నబియ్యం.. పాత రేషన్ కార్డు దారులకే ఇస్తుందా.. లేక కొత్త రేషన్ కార్డులు వచ్చిన తర్వాత వాళ్లకు కూడా కలిసి ఇస్తుందా అన్నది తెలియాల్సి ఉంది.

కొత్త రేషన్ కార్డు దరఖాస్తుల విషయంలో ప్రజలు ఇప్పటికే మీ–సేవా కేంద్రాల ముందు బారులు తీరుతున్నారు. కాగా.. ఇప్పటికే కొంత మంది అర్హుల జాబితాను సిద్ధం చేసిన ప్రభుత్వం.. మరి వారికి కొత్త రేషన్ కార్డులు ఎప్పుడు మంజూరు చేస్తుందన్నది కూడా ఇంకా క్లారిటీ రావాల్సిం ఉండగా.. కొత్తగా దరఖాస్తు చేసుకుంటున్న వారికి ఎప్పుడు వస్తాయనేది సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. దీంతో.. ఈ సన్నబియ్యం పంపిణీ ప్రక్రియపై ప్రజలు ఎలా స్పందిస్తారన్నది చూడాలి.

# ఇప్పటికీ పాత పన్ను విధానంలో అదిరిపోయే బెనిఫిట్స్..

పూర్ణచందర్ మధ్యతరగతి వర్గం, వేతన జీవులకు ఊరట కలిగించేలా ఇటీవల బడ్జెట్‌లో ఆదాయపు పన్నుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటనలు చేసిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా కొత్త పన్ను విధానంలో రూ. 12 లక్షల వరకు టాక్స్ లేదని స్పష్టం చేసింది. వేతన జీవులకు ఈ పరిమితి రూ. 12.75 లక్షల వరకు ఉంటుంది. అయితే ఇప్పటికీ పాత పన్ను విధానంలో చాలా బెనిఫిట్స్ ఉన్నాయి. అవేంటో తెలుసుకుందాం.

2025 బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం ఇటీవల కీలక ప్రకటనలు చేసిన సంగతి తెలిసిందే. ఇందులో ముఖ్యంగా ఆదాయపు పన్ను విధానానికి సంబంధించి మధ్యతరగతి వర్గానికి అదిరిపోయే శుభవార్త చెప్పిందని చెప్పొచ్చు. పాత పన్ను విధానంలో ఎలాంటి మార్పులు చేయకుండా.. ఇదే సమయంలో కొత్త పన్ను విధానంలో టాక్స్ రిబేట్ రూ. 12



లక్షలకు పెంచింది. సెక్షన్ 87కింద ఈ టాక్స్ రిబేట్ వర్తిస్తుంది. ఇంకా వేతన జీవులకు అదనంగా రూ. 75 వేలు స్టాండర్డ్ డిడక్షన్ పొందే సదుపాయం ఉంటుంది. అంటే.. వీరు రూ. 12.75 లక్షల వరకు టాక్స్ చెల్లించాల్సిన అవసరం లేదు. ఇదే సమయంలో కొత్త పన్ను విధానంలో శ్లాబుల్ని కూడా సవరించింది. దీని ద్వారా కూడా టాక్స్‌పేయర్లు బెనిఫిట్స్ పొందొచ్చు.

గత కొంత కాలంగా కొత్త పన్ను విధానాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోంది. ఇందులో భాగంగానే పాత పన్ను విధానంలో ఎలాంటి మార్పులు ప్రకటించకుండా.. కొత్త పన్ను విధానంలో ఊరట కల్పిస్తూ.. డిఫాల్ట్ టాక్స్ రెజిమ్‌గా తీసుకొచ్చింది. ఇక 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి దాదాపు 74 శాతం టాక్స్ పేయర్లు కొత్త పన్ను విధానం కిందనే ఐటీ రిటర్న్స్ దాఖలు చేశారు. అయితే.. ఇప్పుడు కొత్తగా తీసుకొచ్చిన మార్పులతో దాదాపు 90 శాతం మంది వరకు కొత్త పన్ను విధానానికే మొగ్గుచూపే అవకాశం ఉంటుందని అంచనా వేశారు సీబీడీటీ ఛైర్‌పర్సన్ రవి అగర్వాల్. అయితే.. ఇప్పటికీ పాత పన్ను విధానం కొందరికి ఆకర్షణీయంగా ఉంటుంది. అందులో ఉన్న బెనిఫిట్స్ ఏంటో చూద్దాం.

రూ. 12 లక్షల వరకు ఆదాయంపై టాక్స్ లేదు కాబట్టి కొత్త పన్ను విధానం ఇక్కడి వరకు ఓకే.. అయితే రూ. 12 లక్షలకుపైబడిన ఆదాయంపై అన్ని శ్లాబుల ప్రకారం టాక్స్ పడుతుంది. ఇక్కడే పాత పన్ను విధానంలో కొన్ని బెనిఫిట్స్ ఉన్నాయి. ఇందులో బోలెడన్నీ టాక్స్ డిడక్షన్స్, ఎగ్జెంప్షన్స్ ఉన్నాయని గుర్తించాలి. ఇక్కడ పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, సుకన్య సమృద్ధి యోజన వంటి పలు పథకాల్లో ఇన్వెస్ట్ చేయడం ద్వారా ఆర్థిక సంవత్సరంలో గరిష్టంగా రూ. 1.50 లక్షల వరకు టాక్స్ ఆదా చేసుకోవచ్చు. పాత పన్ను విధానంలో హౌస్ రెంట్ అలవెన్స్ కూడా ఆదా చేసుకోవచ్చు. ఇది బేసిక్ శాలరీపై ఆధారపడి ఉంటుంది. బేసిక్ శాలరీలో సగం వరకు హెచ్‌ఆర్‌ఏ కింద పన్ను తగ్గించుకునే వెసులుబాటు ఉంది. ఇంకా రూ. 15 లక్షలకుపైగా ఆదాయం ఉన్నప్పుడు.. పాత పన్ను విధానంలోనే అన్ని టాక్స్ ఎగ్జెంప్షన్స్, డిడక్షన్స్ ఉన్నట్లయితే పన్ను తక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇక్కడా స్టాండర్డ్ డిడక్షన్ కింద రూ. 50 వేలు పన్ను తగ్గించుకోవచ్చు. హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియంలపై గరిష్టంగా రూ. 75 వేల వరకుబీ అదే విధంగా హోం లోన్ వడ్డీపై రూ. 2 లక్షల వరకు మినహాయింపు ఉంటుంది. కింద రూ. 50 వేలు సహా ఇలా పెద్ద మొత్తంలో పన్ను వర్తించే ఆదాయం నుంచి తగ్గించుకొని ప్రయోజనం పొందొచ్చు. ఈ డిడక్షన్స్, పెట్టుబడులు ఉన్నవారు.. టాక్స్ తగ్గించుకునేందుకు ఇప్పటికీ పాత పన్ను విధానంవైపే చూస్తున్నారు.

> రూ. 12 లక్షల వరకు ఆదాయంపై టాక్స్ లేదు కాబట్టి కొత్త పన్ను విధానం ఇక్కడి వరకు ఓకే.. అయితే రూ. 12 లక్షలకుపైబడిన ఆదాయంపై అన్ని శ్లాబుల ప్రకారం టాక్స్ పడుతుంది. ఇక్కడే పాత పన్ను విధానంలో కొన్ని బెనిఫిట్స్ ఉన్నాయి. ఇందులో బోలెడన్నీ టాక్స్ డిడక్షన్స్, ఎగ్జెంప్షన్స్ ఉన్నాయని గుర్తించాలి.

# సేవింగ్స్ అకౌంట్లపై వడ్డీ రేట్లు పెంపు..



రిజర్వ్ బ్యాంక్ ఇటీవల రెపో రేట్లు తగ్గించిన నేపథ్యంలో.. ఇప్పుడు చాలా బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉంది. ఇదే సమయంలో ఇప్పుడు ఒక ప్రముఖ బ్యాంక్ సేవింగ్స్ అకౌంట్ వడ్డీ రేట్లను పెంచుతున్నట్లు వెల్లడించింది. ఎంత బ్యాలెన్స్ ఉంటే వడ్డీ ఎలా ఉంటుందనేది మనం ఇప్పుడు తెలుసుకుందాం.

సాధారణంగా బ్యాంకులు.. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై మాత్రమే వడ్డీ రేట్లు ఆఫర్ చేస్తాయని అంతా అనుకుంటారు. అదే సేవింగ్స్ అకౌంట్లపై వడ్డీ రేట్ల గురించి చాలా మందికి తెలిసుండకపోవచ్చు. అవును.. సేవింగ్స్ అకౌంట్లపై వడ్డీ అంటే.. మీ బ్యాంక్ అకౌంట్లో ఉన్న డబ్బులపైనా బ్యాంకులు వడ్డీ చెల్లిస్తుంటాయి. ఇది మీరు మెయింటెయిన్ చేసే బ్యాంక్ బ్యాలెన్స్‌పై ఆధారపడి ఉంటుందని చెప్పొచ్చు. నెలవారీగా సగటున ఇంత బ్యాలెన్స్ ఉంటే.. ఇంత శాతం అని ఉంటాయి. ఇది అన్ని బ్యాంకుల్లో ఒకేలా ఉండదు. బ్యాంకుల్ని బట్టి వడ్డీ రేట్లు మారుతుంటాయి. ఇప్పుడు ప్రైవేట్ రంగానికి చెందిన ప్రముఖ బ్యాంకుల్లో ఒకటైన.. ఆర్‌బీఎల్ బ్యాంకు శుభవార్త చెప్పింది. సేవింగ్స్ అకౌంట్లలో వడ్డీ రేట్లకు సంబంధించి కీలక మార్పులు ప్రకటించింది. ఇది 2025, ఫిబ్రవరి 15 నుంచి అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. రివైజ్డ్ వడ్డీ రేట్లను బ్యాంక్ తన అధికారిక వెబ్‌సైట్‌లో పేర్కొంది.

ఈ బ్యాంకు తాజాగా ఎంపిక చేసిన కొన్ని బ్యాలెన్స్‌లపై వడ్డీ రేట్లను గరిష్టంగా 50 బేసిస్ పాయింట్ల వరకు పెంచగా.. ఇదే సమయంలో చిన్న మొత్తాల్లో బ్యాలెన్స్ నిర్వహించే వారికి మాత్రం 25 బేసిస్ పాయింట్ల వరకు వడ్డీ రేట్లు తగ్గించినట్లు తెలిపింది. అకౌంట్లో రూ. 10 లక్షల నుంచి రూ. 25 లక్షల వరకు బ్యాలెన్స్ మెయింటెయిన్ చేసే వారికి 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రేటు పెరిగింది. అంతకుముందు 6 శాతంగా ఉండగా.. ఇప్పుడు 6.50 శాతం అందుతోంది. ఇక రూ. 50 కోట్ల నుంచి రూ. 75 కోట్ల వరకు వారికి వడ్డీ రేట్లు 75 బేసిస్ పాయింట్ల మేర పెరగ్గా ఇప్పుడు 6 శాతం వడ్డీ అందుతోంది.

రూ. లక్ష వరకు బ్యాలెన్స్ మెయింటెయిన్ చేసే వారికి అంతకుముందు 3.50 శాతం వడ్డీ అందేది. ఇప్పుడు అది 25 బేసిస్ పాయింట్లు తగ్గి 3.25 శాతానికి చేరింది. రూ. లక్ష నుంచి 5 లక్షల వరకు బ్యాలెన్స్ ఉన్న వారికి ఏకంగా ఒక శాతం వడ్డీ రేటు తగ్గింది. అంతకుముందు ఇది 5.50 శాతంగా ఉండగా.. ఇప్పుడు 4.50 శాతానికి దిగొచ్చింది. రూ. 5-10 లక్షలపై మాత్రం 5.50 శాతంగానే స్థిరంగా ఉంది.

రూ. 10-25 లక్షల బ్యాలెన్స్‌లపై 6 శాతం నుంచి 6.50 శాతానికి పెరిగింది. రూ. 25 లక్షల నుంచి రూ. 3 కోట్ల వరకు బ్యాలెన్స్ నిర్వహిస్తే వారికి 7.50 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది బ్యాంకు. రూ. 5 లక్షల వరకు అకౌంట్లో మెయింటెయిన్ చేసే వారికి మాత్రం వడ్డీ రేటు అంతకుముందుకంటే తగ్గిందని చెప్పొచ్చు.

> అకౌంట్లో రూ. 10 లక్షల నుంచి రూ. 25 లక్షల వరకు బ్యాలెన్స్ మెయింటెయిన్ చేసే వారికి 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రేటు పెరిగింది. అంతకుముందు 6 శాతంగా ఉండగా.. ఇప్పుడు 6.50 శాతం అందుతోంది. ఇక రూ. 50 కోట్ల నుంచి రూ. 75 కోట్ల వరకు వారికి వడ్డీ రేట్లు 75 బేసిస్ పాయింట్ల మేర పెరగ్గా ఇప్పుడు 6 శాతం వడ్డీ అందుతోంది.రూ. లక్ష వరకు బ్యాలెన్స్ మెయింటె యిన్ చేసే వారికి అంతకుముందు 3.50 శాతం వడ్డీ అందేది. ఇప్పుడు అది 25 బేసిస్ పాయింట్లు తగ్గి 3.25 శాతానికి చేరింది.

# ఒక్కరోజే 20 శాతం కుప్పకూలిన స్టాక్..

> ఒక్కరోజే షేర్ ధర రూ. 73.25 తగ్గింది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 5.68 వేల కోట్లుగా ఉంది. ఇక స్టాక్ 52 వారాల గరిష్ట ధర రూ. 457 కాగా.. కనిష్ట విలువ రూ. 182.05 గా ఉంది. గత 5 రోజుల్లో ఈ స్టాక్ 26 శాతానికిపైగా పడిపోయింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 30 శాతం తగ్గింది. 6 నెలల కాలంలో చూస్తే 20 శాతానికిపైగా పుంజుకుంది. గత ఐదేళ్లలో చూస్తే 1450 శాతం పెరిగింది.

భారత స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడుదొడుకులకు లోనవుతున్నాయి. సోమవారం సెషన్లో ఒక దశలో 700 పాయింట్లకుపైగా పడిపోయిన సెన్సెక్స్ ప్రస్తుతం 500 పాయింట్లకుపైగా నష్టాల్లో ఉంది. మార్కెట్లు పడిపోతున్న క్రమంలోనే ఒక స్టాక్ ఏకంగా 20 శాతం పడిపోయింది. దీని గురించి మనం ఇప్పుడు తెలుసుకుందాం.

స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు రిస్క్‌తో కూడుకొని ఉంటాయని చెప్పొచ్చు. ఇక్కడ ఏ మాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా.. నష్టాలు తప్పవు. క్షణాల్లో పరిస్థితి తారుమారయ్యే పరిస్థితి కూడా ఉంటుంది. అందుకే.. స్టాక్ మార్కెట్లపై పూర్తి అవగాహన ఉన్నప్పుడు మాత్రమే సరైన సమయంలో సరైన స్టాక్ ఎంచుకొని.. ఆర్థిక నిపుణుల సలహాతో పెట్టుబడులు పెట్టాలి. ఇంకా ప్రస్తుతం స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడుదొడుకులకు లోనవుతున్నాయి. అంతర్జాతీయంగా అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో ఇలా జరుగుతుందని చెప్పొచ్చు. అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ రోజురోజుకూ కఠిన నిర్ణయాలు తీసుకుంటున్న నేపథ్యంలోనే ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లు అస్థిరతకు లోనవుతున్నాయి. ఇప్పుడు సోమవారం రోజు కూడా దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు పతనం అవుతున్నాయి. ఈ వార్త రాసే సమయంలో బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ సెన్సెక్స్ 500 పాయింట్లకుపైగా నష్టంతో 77,300 మార్కు పైన కదలాడుతోంది. ఇదే సమయంలో నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ నిఫ్టీ 170 పాయింట్ల పతనంతో 23,400 మార్కు దిగువన ఉంది.



ఇలా మార్కెట్లు భారీగా పడుతున్న క్రమంలోనే కొన్ని స్టాక్స్ లాభాల్లో,, మరికొన్ని స్టాక్స్ నష్టాల్లో ట్రేడవుతున్నాయి. ఇప్పుడు ఒక్కరోజే ఒక్క కారణంతో ఏకంగా 20 శాతం పడిపోయిన స్టాక్ గురించి మనం మాట్లాడుకుందాం. ఇదే తిలక్‌నగర్ ఇండస్ట్రీస్. ఇది ప్రముఖ విస్కీ బ్రాండ్.. మాన్షన్ హౌస్ పేరిట విస్కీ, జిన్, బ్రాండీ తయారీ, మార్కెటింగ్ సహా విక్రయం చేస్తుంటుంది. ఇప్పుడు తన మాన్షన్ హౌస్, సేవాయ్ క్లబ్ బ్రాండ్ పేరును ఇతర సంస్థలు వినియోగిస్తుండటంపై కంపెనీ బాంబే హైకోర్టులో పిటిషన్ వేయగా.. దీనిని న్యాయస్థానం తిరస్కరించింది. దీంతో స్టాక్‌పై భారీగా ఎఫెక్ట్ పడింది. దెబ్బకు 20 శాతం కుప్పకూలిపోయింది.

కిందటి సెషన్లో రూ. 366.45 వద్ద ముగిసిన ఈ స్టాక్ ఇవాళ స్వల్ప నష్టంతో రూ. 351 వద్ద ఓపెన్ అయినప్పటికీ.. కాసేపటికే పతనమైంది. చివరకు 19.99 శాతం నష్టంతో రూ. 293.20 వద్ద స్థిరపడింది. ఒక్కరోజే షేర్ ధర రూ. 73.25 తగ్గింది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 5.68 వేల కోట్లుగా ఉంది. ఇక స్టాక్ 52 వారాల గరిష్ట ధర రూ. 457 కాగా.. కనిష్ట విలువ రూ. 182.05 గా ఉంది. గత 5 రోజుల్లో ఈ స్టాక్ 26 శాతానికిపైగా పడిపోయింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 30 శాతం తగ్గింది. 6 నెలల కాలంలో చూస్తే 20 శాతానికిపైగా పుంజుకుంది. గత ఐదేళ్లలో చూస్తే 1450 శాతం పెరిగింది. ఏదేమైనా మార్కెట్లలో ఇన్వెస్ట్ చేసే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం మంచిది. అప్పుడే రిస్క్ లేకుండా లాభాలు అందుకోవచ్చు.

# బ్రిటన్‌లో అక్రమ వలసదారులపై ఉక్కుపాదం, 600 మంది అరెస్ట్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బాటలోనే యూకే ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ నడుస్తున్నారు. యూకేలో నివసిస్తున్న 600 మంది అక్రమ వలసదారులను అరెస్ట్ చేసింది. లేబర్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏకంగా 3 వేల మందిని అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. అక్రమ వలసలపై తీవ్ర కఠినంగా ఉంటామని యూకే ప్రధాని తేల్చి చెప్పారు. యూకే ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో ఇప్పటివరకు బ్రిటన్‌లో ఉన్న అక్రమ వలసదారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.

బ్రిటన్‌లో ఉంటున్న అక్రమ వలసదారులపై.. అక్కడి ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. గతేడాది జులైలో బ్రిటన్‌లో లేబర్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ప్రధానమంత్రిగా కీర్ స్టార్మర్ బాధ్యతలు చేపట్టారు. అయితే అప్పటి నుంచే బ్రిటన్‌లో అక్రమ వలసలను లేబర్ పార్టీ అడ్డుకుంటూనే ఉంది. గతేడాది జులై నుంచి ఇప్పటివరకు మొత్తం 3 వేల మంది అక్రమ వలసదారులను అరెస్ట్ చేసినట్లు అక్కడి అధికారులు గణాంకాలు విడుదల చేస్తున్నారు. ఇందులో ఒక్క జనవరిలోనే ఏకంగా 600 మంది అక్రమ వలసదారులను అరెస్ట్ చేసినట్లు బ్రిటన్ అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి.





ఇక యూకేలో అక్రమ వలసలపై తాజాగా బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ స్పందించారు. అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతామని.. బ్రిటన్‌లో ఇక అక్రమ వలసలకు ముగింపు పలకనున్నట్లు తాజాగా ట్విటర్‌లో ఒక పోస్ట్ పెట్టారు. యూకేలో అక్రమ వలసలు పెరిగాయని పేర్కొన్న కీర్ స్టార్మర్.. చాలా మంది అక్రమంగా బ్రిటన్‌లో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి చట్ట వ్యతిరేక వలసలను తాము ప్రోత్సహించమని తేల్చి చెప్పిన యూకే పీఎం.. త్వరలోనే వాటిని ముగిస్తామని స్పష్టం చేశారు. గతేడాది బ్రిటన్‌లో అధికారంలోకి వచ్చిన ఈ లేబర్ పార్టీ.. ప్రధానంగా సరిహద్దు భద్రతపై స్పెషల్ ఫోకస్ పెట్టింది.

ఈ ఏడాది జనవరిలో యూకే ఇమ్మిగ్రేషన్ డిపార్ట్‌మెంట్ అధికారులు బ్రిటన్ వ్యాప్తంగా వందల మంది అక్రమ కార్మికులను అరెస్టు చేశారని యూకే హోం శాఖ వర్గాలు వెల్లడించాయి. వీరంతా అక్రమంగా బ్రిటన్‌లోకి అడుగుపెట్టినట్లు గుర్తించారు. బార్‌లు, రెస్టారెంట్లు, కార్ వాషింగ్ సెంటర్లు, ఇతర స్టోర్లలో పని చేస్తున్నట్లు బ్రిటన్ అధికారులు గుర్తించారు. దాదాపు 828 ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టిన అధికారులు మొత్తంగా.. 609 మందిని అరెస్ట్ చేసినట్లు యూకే హోంశాఖ గణాంకాలు చెబుతున్నాయి. గతేడాది జులై నుంచి ఇప్పటివరకు దాదాపు 3వేల మందికిపైగా అక్రమ వర్కర్లను అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నాయి.

అయితే వివిధ దేశాల నుంచి కొంత మందికి ఉద్యోగాల ఆశ చూపించి.. వారిని కొన్ని క్రిమినల్ గ్యాంగ్‌లు ఎంతో ప్రమాదకరమైన మార్గాల్లో బ్రిటన్‌కు తీసుకువచ్చినట్లు ఇమ్మిగ్రేషన్ అధికారులు చెబుతున్నారు. అందులో కొందరు ఇంగ్లీష్ ఛానల్‌ను ఈదుకుంటూ యూకేలోకి వచ్చినట్లు తాము చేసిన తనిఖీల్లో బయటపడినట్లు చెప్పారు.

అయితే ఈ అక్రమ వలసదారులను వారి వారి దేశాలకు తిరిగి పంపించే విషయంపై త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుంటామని బ్రిటన్ అధికారులు తెలిపారు. మరోవైపు.. అక్రమ వలసదారుల అడ్డగింత, సరిహద్దు రక్షణ, శరణార్థులకు సంబంధించిన బిల్లుపై బ్రిటన్ పార్లమెంట్‌లో చర్చ జరగనుంది. ఇక.. ఇటీవలె అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ కూడా.. ఆ దేశంలో అక్రమంగా ఉంటున్నవారిని గుర్తించి మరీ.. వారిని వారి స్వదేశాలకు పంపిస్తున్నారు.

# హైకోర్టు కేసులు వాయిదా పడేలా చేస్తున్న కుంభమేళా..

ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు దేశం నలు మూలల నుంచే కాకుండా విదేశాల నుంచి సైతం అనేక మంది భక్తులు హాజరు అవుతున్నారు. రోజూ కోటి మంది వరకు వస్తూ.. పవిత్ర త్రివేణీ సంగమంలో పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. గత వారం రోజులుగా భక్తుల తాకిడి ఎక్కువ కాగా.. ఆ ఎఫెక్ట్ హైకోర్టుపై పడింది. ముఖ్యంగా అలహాబాద్ హైకోర్టులోని కేసులన్నీ హైకోర్టులోని కేసులన్నీ పెండింగ్‌లో పడ్డాయి. 144 ఏళ్లకు ఒకసారి వచ్చే మహా కుంభమేళా జనవరి 13వ తేదీన ప్రారంభం కాగా.. పెద్ద ఎత్తున భక్తులు అక్కడకు వెళున్నారు. విదేశాల నుంచి సైతం ప్రముఖులు వస్తూ.. త్రివేణీ సంగమంలో పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. ఈక్రమంలోనే ప్రయాగ్ రాజ్ వెళ్లే మార్గాల్లో భారీగా ట్రాఫిక్ జామ్‌లు అవుతున్నాయి. ముఖ్యంగా వారం రోజుల నుంచి అయితే 200 నుంచి 300 కిలో



మీటర్ల మేర ఎక్కడికక్కడ వాహనాలు నిలిచి పోయాయి. 50 కిలో మీటర్లు ప్రయాణించేందుకు 10 నుంచి 12 గంటల సమయం పడుతుంది. 45 రోజుల పాటు సాగే ఈ మహా కుంభమేళా జనవరి 26వ తేదీ వరకు కొనసాగనుంది. అప్పటి వరకు ప్రజలకు ట్రాపిక్ సమస్యలు తప్పేలా లేవు.

పెండింగ్‌లో పడేలా చేసింది. ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు పెద్ద ఎత్తున భక్తులు తరలి వెళ్తున్నారు. దేశం నలుమూలల నుంచే కాకుండా విదేశాల నుంచి సైతం భక్తులు పోటెత్తుతుం డగా.. రోడ్లన్నీ స్తంభించిపో యాయి. దాదాపు 60 కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోగా.. భక్తులు అనేక సమస్యలు ఎదుర్కుంటున్నారు. కేవలం కుంభమేళాకు వెళ్లే వాళ్లే కాకుండా సామాన్య ప్రజలు సైతం ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా

అయితే ఈ ట్రాఫిక్ సమస్యల వల్లే ఉత్తర ప్రదేశ్‌లోని అలహాబాద్ హైకోర్టులో కేసులన్నీ గత కొన్ని వారాలుగా పెండింగ్‌లో పడుతున్నాయి. రద్దీ వల్ల పిటిషన్ దారులు, లాయర్లు సమయానికి కోర్టుకు హాజరు కాలేకపోతున్నారు. దీంతో చేసేదేమీ లేక ఆ కేసులను వాయిదా వేస్తున్నారు. ముఖ్యంగా ఈరోజు ఆల్ట్ న్యూస్ జర్నలిస్ట్, ఫ్యాక్ట్ చెకర్ మొహమ్మద్ జుబేర్ ఓ పిటిషన్ వేశారు. ఘజియాబాద్ దస్నా దేవి ఆలయం కేసులో నమోదు అయిన క్రిమనల్ కేసును కొట్టివేయాలంటూ న్యాయస్థానాన్ని విన్నవించారు. ఈ పిటిషన్‌పై ఈరోజు అలహాబాద్ హైకోర్టులో విచారణ జరగాల్సి ఉంది. కానీ కుంభమేళా ట్రాఫిక్ కారణంగా పిటిషనర్లు కోర్టుకు హాజురు కాలేకపోయారు. దీంతో చేసేదేమీ లేక జస్టిస్ సిద్దార్థ్ వర్మ, జస్టిస్ యోగేంద్ర కుమార్ శ్రీవాత్సవ్ కేసును వాయిదా వేశారు. ముఖ్యంగా ట్రాఫిక్ నిబంధనల వల్ల ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేకపోతున్నట్లు తెలిపారు. ఈ కారణం వల్లే ఇరు పార్టీలకు చందిన వాళ్లు హాజరు కాలేకపోయారని స్పష్టం చేశారు. దీని కారణంగానే జుబేర్‌కు ఫిబ్రవరి 17వ తేదీ వరకు అరెస్టు నుంచి తాత్కాలిక ఉపశమనం లభించింది.

## కోతి చేసిన పనికి శ్రీలంక వ్యాప్తంగా కరెంట్ కట్!

కోతుల గురించి అవి చేసే రచ్చ గురించి దేశ వ్యాప్తంగా ఉన్న ప్రజలకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఊరికే వెళ్తున్న వారిపై విరుచుకు పడుతూ.. రచ్చ చేసే కోతులను చూస్తే ధైర్యంగా ఉండే వాళ్లకంటే భయపడే వాళ్లే ఎక్కువ. అదే ఒకటీ, రెండు కోతులు మాత్రమే ఉంటే పెద్దగా భయపడకుండా ఏ రాయో, కట్టెనో తీసుకుని వెళ్లగొడుతుంటారు. అవి కూడా జనాలు ఎక్కువ ఉంటే జంకుతుంటాయి. కానీ తాజాగా ఓ కోతి మాత్రం దేశ ప్రజలందరినీ ముప్పు తిప్పలు పెట్టింది. అది చేసిన ఓ పని వల్ల శ్రీలంక దేశ వ్యాప్తంగా కరెంట్ బంద్ అయింది.

శ్రీలంకలో ఫిబ్రవరి 9వ తేదీ రోజు అంటే ఆదివారం.. దేశవ్యాప్తంగా కరెంట్ బంద్ అయింది. ఒక్కసారిగా దేశం మొత్తం విద్యుత్ నిలిచిపోవడంతో.. ప్రజలు అంతా తీవ్ర సమస్యలు ఎదుర్కొన్నారు. ఆసుపత్రులు, కార్యాలయాల్లో పనులన్నీ నిలిచిపోయాయి. ముఖ్యంగా అత్యవసరం అనుకున్న వాళ్లంతా జనరేటర్లనపైనే ఆధార పడాల్సి వచ్చింది. ఉదయం 11 గంటలకు కరెంట్ పోగా.. రాత్రయినా రాలేదు. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో.. సదరు ఆఫీసర్లకు ప్రజలు ఫోన్ల మీద ఫోన్లు చేశారు. అలాగే అనేక మంది సోషల్ మీడియా వేదికగా కరెంటు లేదంటూ పోస్టులు పెట్టడం ప్రారంభించారు.

అలహాబాద్

# ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై ప్రశాంత్ కిషోర్ వ్యాఖ్యలు

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్, కేజ్రీవాల్ ఓటమికి ప్రధాన కారణం ఏంటి అనేది ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిషోర్ తాజాగా వెల్లడించారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్ట్ అయి జైలుకు వెళ్లినప్పుడే ముఖ్యమంత్రి పదవికి కేజ్రీవాల్ రాజీనామా చేయాల్సిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. బెయిల్‌పై విడుదలైన తర్వాత సీఎం పదవి నుంచి తప్పుకోవడమే ఆయన చేసిన అతి పెద్ద తప్పిదం అని తెలిపారు. కేజ్రీవాల్ రాజీనామానే.. ఆప్‌కు తీవ్ర నష్టాన్ని తీసుకువచ్చిందని ప్రశాంత్ కిషోర్ వెల్లడించారు.

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై జన్ సురాజ్ పార్టీ అధినేత, పోల్ స్ట్రాటజిస్ట్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఈ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఘోరంగా ఓడిపోవడానికి కారణాలు చెప్పారు. అదే సమయంలో ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ పరాజయం వెనుక ఉన్న కారణం కూడా వెల్లడించారు. గతేడాది ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్ట్ అయిన సమయంలోనే ఢిల్లీ ముఖ్యమంత్రి పదవికి అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా చేసి ఉండాల్సింది అని అభిప్రాయం వ్యక్తం చేశారు. జైలు నుంచి విడుదలైన తర్వాత ఎన్నికలకు కొన్ని నెలల ముందు ఆయన సీఎం పదవికి రాజీనామా చేయడం.. ఆప్‌కు లాభం కంటే నష్టమే ఎక్కువగా చేసిందని ప్రశాంత్ కిషోర్ చెప్పుకొచ్చారు. బెయిల్ వచ్చిన తర్వాత అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా చేయడం ఆయన చేసిన అతి పెద్ద తప్పు అని వెల్లడించారు.



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఓటమికి మొదటి కారణం గత 10 ఏళ్ల పాటు అధికారంలో ఉండగా.. ప్రభుత్వ వ్యతిరేకతనే అని చెప్పారు. ఇక రెండో కారణం అరవింద్ కేజ్రీవాల్ రాజీనామా అని ప్రశాంత్ కిషోర్ వెల్లడించారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్ట్ అయినపుడు ఆయన పదవి నుంచి తప్పుకుని ఉండాల్సిందని చెప్పారు. అయితే బెయిల్ పొందిన తర్వాత రాజీనామా చేయడం.. ఎన్నికలకు ముందు ఆతిశీని ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోబెట్టడం పెద్ద వ్యూహాత్మక తప్పిదమే అయ్యిందని వెల్లడించారు.

అంతేకాకుండా ఇటీవలి కాలంలో అరవింద్ కేజ్రీవాల్ రాజకీయ వైఖరి కూడా మారిందని.. దేశంలో ప్రతిపక్ష కూటమిగా ఉన్న ఇండియాపై ఆయన నిర్ణయాలు కూడా ఆప్‌ను కొంత వరకు దెబ్బతీశాయని చెప్పారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమితో కాకుండా ఒంటరిగా పోటీ చేయడంతో అది ఆప్ పనితీరుపై తీవ్ర ప్రభావం చూపించిందని ప్రశాంత్ కిషోర్ వెల్లడించారు. కేజ్రీవాల్ పరిపాలనలోని లోపాలను ఢిల్లీ ప్రజలు ఎత్తి చూపినా ఆప్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. ఢిల్లీలో ఇక ఆప్ తన రాజకీయ ఆధిపత్యాన్ని తిరిగి పొందడం కష్టమేనని చెప్పారు. ఇక చాలా కష్టపడితే కానీ.. అరవింద్ కేజ్రీవాల్‌ను ఢిల్లీ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. దీంతో 15 ఏళ్ల కాంగ్రెస్ పాలన, 12 ఏళ్ల ఆప్ పాలన అనంతరం.. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ గడ్డపై కాషాయ పార్టీ జెండా ఎగిరింది. 70 అసెంబ్లీ స్థానాల్లో బీజేపీకి 48 సీట్లు దక్కగా ఆప్ కేవలం 22 స్థానాలకే పరిమితమై అధికారాన్ని పోగొట్టుకుంది. ఇక ఒక్క స్థానంలో గెలవకుండా వరుసగా మూడోసారి కాంగ్రెస్ పార్టీ సున్నాకే పరిమితం అయింది.

# కంప్యూటర్ జాబ్ చేస్తున్నారా.. ఈ వర్కౌట్స్ చేయాల్సిందే..

నేటి కాలంలో చాలా మంది కంప్యూటర్స్ జాబ్స్ చేస్తున్నారు. అలాంటివారికి ఎక్కువగా వెన్నునొప్పి, మెడనొప్పి వస్తుంటాయి. దీని నుంచి రిలాక్స్ అవ్వాలంటే కొన్ని స్ట్రెచింగ్ వర్కౌట్స్ చేయాలి. అవేంటో చూద్దాం. చాలా మంది ఎక్కువసేపు కూర్చొని పని చేయడం వల్ల మెడ, వీపు నొప్పి వస్తుంది. అలా వచ్చినా కూడా కచ్చితంగా వర్క్ చేయాలి. అలాంటప్పుడు కొన్ని వర్కౌట్స్, స్ట్రెచెస్ చేయడం వల్ల సమస్య తగ్గుతుంది. రెగ్యులర్‌గా చేస్తే వారికి నొప్పులు తగ్గుతాయి. మరి అలాంటి స్ట్రెచెస్ ఏంటో తెలుసుకోండి.

క్వాడ్ స్ట్రెచ్.. ఎక్కువ సేపు కూర్చోవడం వల్ల వచ్చే సమస్యల్ని ఇది దూరం చేస్తుంది. ఎలా చేయాలంటే మీ పాదాలను ఒకేదగ్గర పెట్టి నిలబడాలి. మీ ఎడమ కాలుని వెనక్కి వంచి ఎడమ చేతితో పాదాన్ని పట్టుకోండి. చేతులతో కాలుని చాచండి. ఇలానే కాసేపు ఉండి తిరిగి వేరే వైపు కూడా ఇలానే చేయండి.







ఫార్వర్డ్ స్ట్రెచ్.. ఎక్కువసేపు కూర్చునే వారు ఈ స్ట్రెచింగ్ చేయొచ్చు. దీనికోసం చేతులని వెనుకభాగంలో ఉంచి శరీరాన్ని ముందుకు చాచండి. నెమ్మదిగా ముందుకు వంగండి. చేతులు కూడా పైకి పెట్టండి. ఇది మంచి స్ట్రెచింగ్ వర్కౌట్. ఇది బ్యాక్ ట్విస్ట్ నొప్పిని తగ్గించడమే కాకుండా నడుముని టోన్ చేసేందుకు కూడా సాయపడుతుంది. బ్యాక్ ట్విస్ట్‌లు నడుము కొవ్వుని తగ్గిస్తాయి. ముందుగా నేలపై నిలబడాలి. చేతులని రిలాక్స్ మోడ్‌లో పెట్టండి. మీ అప్పర్ బాడీని ఓ వైపు నుండి మరో వైపుకి తీసుకురండి. వీలైనంత వరకూ ట్విస్ట్ చేయండి. మరోవైపు కూడా ఇలానే చేయండి. దీని వల్ల వెన్నునొప్పి తగ్గి పనిచేయడానికి శక్తిని అందిస్తాయి.

స్ట్రెచ్ క్యాట్ పోజ్.. ఇది మీరు హాయిగా కూర్చునే చేయొచ్చు. దీని వల్ల కండరాల ఒత్తిడి తగ్గుతుంది. వెన్నునొప్పి తగ్గుతుంది. ఇది చేయడానికి ముందుగా మీ కాళ్ళని వెనక్కి మడిచి కూర్చోవాలి. చేతులని నిటారుగా, మోకాళ్ళని వంచి నేలపై నిలబడండి. మీ బ్యాక్‌నికి పైకి లేపి తలని క్రిందికి వంచండి. చేతులని వీలైనంత వరకూ క్రిందకి చాచండి. దీని వల్ల చాలా రిలాక్స్‌గా ఉంటారు.

సైడ్ స్ట్రెచింగ్.. సైడ్ స్ట్రెచెస్ అనేది బెస్ట్ స్ట్రెచెస్. దీని వల్ల ఇన్‌స్టంట్ రిలీఫ్ ఉంటుంది. ఎక్కువసేపు కూర్చునే వారు దీనిని కచ్చితంగా చేయాలి. ఇది చేయడానికి ముందుగా నిలబడాలి. చేతులని పైకి లేపి కలిపి పట్టుకుండి. ఎడమవైపుకి వంగి, వీలైనంతత వరకూ సాగదీయండి. మళ్ళీ స్టార్టింగ్ పాయింట్‌కి వచ్చి కుడివైపుకి కూడా ఇలానే చేయండి.

ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఇవి పాటించడం వల్ల ఫలితాలు అనేవి వ్యక్తిగతం మాత్రమే. వీటిని పాటించే ముందు డైటీషియన్‌ని సంప్రదించడమే ఉత్తమ మార్గం.









# పిల్లలు హోంవర్క్ చేయడానికి మారం చేస్తున్నారా..?



పిల్లలు హోంవర్క్ చేయడానికి మారం చేస్తున్నారా..? పిల్లలు ఆడుకోవడానికి, ఫోన్‌లో వీడియోలో చూడటానికి, వీడియో గేమ్‌లు ఆడానికి చూపినంత ఇంట్రెస్ట్ చదువుకోవడానికి, హోంవర్క్ చేయడానికి చూపించరు. కొంతమంది పిల్లలు.. స్కూల్ నుంచి ఇంటికి రాగానే.. హోంవర్క్ పూర్తి చేసేస్తుంటారు. అయితే, కొందరు పిల్లలు మాత్రం హోంవర్క్ పూర్తి చేయడానికి ఇష్టపడరు. వీళ్లతో హోంవర్క్ చేయించడానికి.. తల్లిదండ్రులు నానా తంటాలు పడుతుంటారు. పిల్లల చదువులో హోంవర్క్ కీలకమైన అంశం. ఇది క్లాస్ రూమ్ అభ్యాసాన్ని బలోపేతం చేస్తుంది, అధ్యయన నైపుణ్యాలను అభివృద్ధి చేస్తుంది, బాధ్యత, టైమ్ మేనేజ్‌మెంట్ అలవాటు అవుతుంది. మీ చిన్నారి హోంవర్క్ చేయడానికి మారం చేస్తుంటే.. కొన్ని టిప్స్ మీ చాలా హెల్ప్ అవుతాయి. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.

చదువుకోవడానికి వాతావరణాన్ని సృష్టించండి.. మీ పిల్లలను చదువుకోవడానికి, హోంవర్క్ పూర్తి చేయడానికి.. అనువైన ప్రదేశాన్ని సృష్టించండి. మీ పిల్లలకు అవసరమైన పెన్నులు, బుక్స్, పేపర్స్, రిఫరెన్స్ మెటీరియల్స్ వంటి అవసరమైన వస్తువులను వారికి అందుబాటులో ఉంచండి. మంచి వాతావరణం వారి ఏకాగ్రత, ఉత్పాదకతను ప్రోత్సహిస్తుంది.

కొట్టొద్దు.. కొందరు పేరెంట్స్.. పిల్లలు హోంవర్క్ చేయడానికి మారం చేస్తుంటే.. తిడుతుంటారు, కొందరైతే ఏకంగా కొట్టేస్తారు కూడా. ఇలా చేస్తే.. మీ చిన్నారి మొడిగా తయారవుతుంది. పిల్లలను తిట్టి, కొట్టి హోం వర్క్ చేయించడం ఆపండి. వాళ్లతో ఫ్రెండ్లీగా మాట్లాడి హోంవర్క్ పూర్తి చేయండి.

రొటీన్ సెట్ చేయండి.. చాలామంది పిల్లలు హోం వర్క్ పేరు తీయగానే.. ఆడుకున్న తరవాత చేస్తాం, తిన్నాక చేస్తాం, ఉదయం నిద్ర లేచిన తరవాత చేస్తాం.. అంటూ రకరకాల సాకులు చెబుతుంటారు. హోంవర్క్‌ను పోస్ట్‌పోన్ చేయకుండా.. రోజూ ఒకే రొటీన్ ఫాలో అయ్యేలా టైమ్ షెడ్యూల్ సెట్ చేయండి. కొందరు స్కూల్ నుంచి రాగానే హోంవర్క్ చేయడానికి ఇష్టపడుతుంటారు, కొందరు ఆడుకున్న తర్వాత హోంవర్క్ చేయాలనుకుంటారు. మీ పిల్లలకు నచ్చిన సమయంలో హోంవర్క్ టైమ్ పెట్టండి. రోజూ ఇదే ఫాలో అయితే.. అలవాటుగా మారిపోతుంది.

తక్కువగా ఉన్నవి ముందు చేయించండి.. స్కూల్ నుంచి రాగానే వాళ్లకు స్నాక్స్ పెట్టండి. స్కూల్‌లో జరిగిన విషయాల గురించి వాళ్లతో మాట్లాడండి. చేయించాల్సిన హోం వర్క్ ఏముందో చూడండి. తక్కువగా ఉన్న పనిని ముందుగా పూర్తి చేయాలని చెప్పండి. కాస్త సమయం ఎక్కువ తీసుకునే పనులను మెల్లగా చేయించండి. హోం వర్క్ అంతా పూర్తి చేసిన తరవాత పిల్లలు ఆడుకోవటానికి సమయం ఉండదు అనే ఆలోచనలో ఉంటుంటారు. వాళ్లని ఇంట్లోనే ఉండాలనే రూల్స్ పెట్టకండి. ఆటలు ఆడుకునేందుకు బయటకు పంపించండి. ఆడితే.. శారీరకంగా, మానసికంగా రిలాక్స్ అవుతారు. మీరే చేసేయవద్దు.. పిల్లలు హోం వర్క్ చేయకుంటే స్కూల్లో టీచర్లు తమ పిల్లల్ని కొడతారని కొంతమంది వాళ్ల తల్లులే చేసేస్తుంటారు. ఇలా ఎంతమాత్రం చేయకూడదు. దీంతో పిల్లలు హోం వర్క్ చేసేందుకు ఆసక్తి చూపించరు. వాళ్లు మా అమ్మ చేసేస్తుందిలే అనే భావనలోకి వస్తారు. వాళ్లలో నేర్చుకునే శక్తి కూడా తగ్గుతుంది. వాళ్లకు సహాయం కావలిస్తే.. చేయాలి గానీ మీరే మొత్తం హోంవర్క్ చేయవద్దు. బట్టీ వద్దు.. పిల్లలు బట్టీ పట్టి చదవకుండా జాగ్రత్త తీసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే. అందువల్ల హోం వర్క్‌లో సైన్స్ ప్రాజెక్టులు చేయాల్సి వస్తే.. కాస్త ఎక్కువ శ్రద్ధ పెట్టి పిల్లలకు నేర్పించాలి. పిల్లలకు యాంత్రికంగా కాకుండా ఆ సబ్జెక్టు గురించి పూర్తి అవగాహన వచ్చే విధంగా వివరించి చెప్పండి.

# కిచెన్‌లోని పదార్థాలకి చీమలు, పురుగులు పట్టకుండా..

వంటగదిలో వస్తువులు, ఆహార పదార్థాలకి చీమలు పడుతుండడం కామన్. అలాంటి వాటికి కొన్ని టిప్స్ ఉన్నాయి. దీంతో సమస్య పరిష్కారమవుతుంది.

మన రోజువారీ జీవితంలో కొన్ని చిన్న చిన్న సమస్యలు చాలా ఇబ్బంది పడతాయి. అందులో వంట గదిలో ఫుడ్స్‌కి చీమలు, పురుగులు పడుతుంటాయి. అలాంటప్పుడు కొన్ని టిప్స్ ఫాలో అయితే సమస్య తగ్గుతుంది.

నవంబర్ 10 తో ముగియనున్న అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్ ఎ సేల్ ముగిసేలోపే షాపింగ్ చేసేయండి

బేకింగ్ సోడా.. బేకింగ్ సోడా కూడా కలపొచ్చు. అయితే, అవి కేవలం పప్పులు, బియ్యం వంటి గింజల్లోనే కలపాలి. ఆ తర్వాత వాటిని చక్కగా వాష్ చేయడం మరువొద్దు.

వెనిగర్.. వెనిగర్ కూడా కీటకాలని దూరం చేస్తుంది. అందుకోసం కాటన్ బాల్స్‌ని వెనిగర్‌లో ముంచి అక్కడక్కడ పెట్టండి. దీని వల్ల ఆ ఘాటు వాసనకి చీమలు, కీటకాలు రావు.

బిర్యానీ ఆకులు.. పప్పులు, బియ్యం, నట్స్, పల్సెస్ ఇలాంటి వాటికి చీమలు, పురుగులు పట్టకుండా అందులో బిర్యానీ ఆకులు వేయండి. వాటి ఘాటు వాసనకి చీమలు, పురుగులు పట్టవు. ఇక తేనె వంటి వాటికి కూడా చీమలు పడుతుంటాయి. అలాంటప్పుడు అందులో లవంగాలు వేయొచ్చు. దీని వల్ల దానికి చీమలు అంతగా పట్టవు. అదే విధంగా వాటి మూత చుట్టూ వాసెలిన్ రాయడం మంచిది. దీని వల్ల చీమలు పట్టవు.

బియ్యం, గోధుమ పిండి.. మన ఇళ్ళలో బియ్యం పిండి, గోధుమ పిండి కొనుక్కొచ్చి పెడతాం. వాటికి కూడా ఎక్కువగా పురుగులు పట్టే అవకాశం ఉంది. అలాంటి వాటికి కూడా పురుగు పట్టకుండా ఉండాలంటే మిరియాలు, దాల్చిన చెక్క అందులో వేయాలి.

దాల్చిన చెక్క.. పంచదార డబ్బాలో దాల్చిన చెక్క వేస్తే చీమలు, పురుగులు పట్టవు. దీనిని వాసన కారణంగా చీమలు పట్టవు. కాబట్టి, చక్కెర డబ్బాలో ఓ ముక్క దాల్చిన చెక్క వేసి పెట్టండి.

వీటితో పాటు.. ఎప్పటికప్పుడు సరుకుల్ని క్లీన్ చేస్తుండాలి. లేకపోతే పురుగులు, చీమలు పడుతుంటాయి. కాబట్టి, వీటిని ఎప్పటికప్పుడు క్లీన్ చేయడం మరువొద్దు.



# తిన్నా షుగర్ పెరగదు..!



దీపావళి కూడా రాబోతుంది. దీపావళి అంటేనే వెలుగుల పండుగ. అమావాస్య చీకట్లను చీల్చుతూ ఎటుచూసినా దీపాల సొబగులే.. అంబరాన్నంటే సంబరాలే. దీపావళి అంటే దీపాలే కాదు.. టేస్టీ.. టేస్టీ.. స్వీట్లు కూడా గుర్తొస్తాయి. పండుగ రోజు అందరూ స్వీట్స్ తింటూ ఎంజాయ్ చేస్తుంటే.. షుగర్ పేషెంట్స్ మాత్రం మిఠాయిలు, స్వీట్స్ తినకుండా నోరు కట్టేసుకుంటారు. చక్కెర పదార్థాలు తింటే.. బ్లడ్ షుగర్ లెవల్స్ పెరుగుతాయని భయపడుతుంటారు. మీరు డయాబెటిస్‌తో బాధపడుతుంటే.. రుచికరమైన స్వీట్స్ మీకోసమే. పండుగ రోజు స్వీట్స్ త్యాగం చేయనవసరం లేదు, అలాగే బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంటాయి. అవేంటో, ఎలా తయారు చేయాలో ఈ స్టోరీలో చూద్దాం.

స్కిమ్డ్ మిల్క్ – 5 కప్పులు, బియ్యం – 60 గ్రాములు (వేడి నీటిలో 30 నిమిషాలు నానబెట్టండి), యాలకులు – 6

పిస్తా పొడి – 2 టేబుల్ స్పూన్లు, రోజ్ ఎసెన్స్ – 1/4 స్పూన్, బాదం పప్పులు – 10, ఇలా తయారు చేయండి..

బియ్యాన్ని వడకట్టి బ్లెండర్లో వేయండి. దీనిలో కొంచెం పాలు వేసి బ్లెండ్ చేయండి. మిగిలిన పాలను మరిగించండి. ఆ తర్వాత దానిలో రుబ్బిన బియ్యం వేసి మరిగించండి. దీన్ని గరిటతో తిప్పుతూ ఉండాలి. అడుగు అంటకుండా చూసుకోవాలి. మంటను సిమ్‌లో పెట్టి.. 20 – 25 నిమిషాల పాటు మరిగించండి. పిండి దగ్గరపడిన తర్వాత.. మంట ఆర్పి యాలకులు వేయండి. దీనిలో పిస్తా పొడి, రోజ్ ఎసెన్స్ వేసి మళ్లీ కదపండి. దీన్ని ఫ్రిజ్‌లో పెట్టి, ఆ తర్వాత బాదం పప్పు వేసుకుని ఎంజాయ్ చేయండి.

రాగీ ఓట్స్ లడ్డు..

రాగి పిండి – కప్పున్నర, ఓట్స్ – కప్పు, ఖర్జూరాలు – 20, పాలు – 1/4 కప్పు, నెయ్యి – టేబుల్ స్పూన్, యాలకుల పొడి – 1 టీస్పూన్, తెల్ల నువ్వులు – 1/4 కప్పు, కొబ్బరి పొడి – 1/4 కప్పు, తేనె– 1 టేబుల్ స్పూన్, ?ఇలా తయారు చేయండి.. ఓట్స్‌ను డ్రై రోస్ట్ చేసి మిక్సీలో గ్రైండ్ చేసుకోండి. 15 ఖర్జూరాల్లో గింజలు తీసి బ్లెండర్‌లో వేయండి, దీనిలో పాలు పోసి పేస్ట్‌లా చేసుకోండి. మిగిలిన ఖర్జూరాలను చిన్న ముక్కలుగా కోసుకోవాలి. తెల్ల నువ్వులను డ్రై రోస్ట్ చేసుకోవాలి. ఒక పాన్‌లో నెయ్యి వేసి, ఓట్స్ పిండిని తక్కువ మంటపై కొన్ని నిమిషాలు వేయించాలి. మరో పాన్ తీసుకుని నెయ్యి వేసి రాగి పిండిని పచ్చివాసన పోయే వరకు తక్కువ మంట మీద వేయించాలి. ఓట్స్ పిండిని రాగుల పిండితో కలపండి. తర్వాత ఖర్జూరం పేస్ట్ వేసి బాగా కలపాలి. యాలకుల పొడి వేసి బాగా కలపాలి. కొన్ని నిమిషాలు తక్కువ మంటపై ఉంచండి. ఆ తర్వాత మంట ఆర్పి, ఈ మిశ్రమాన్ని చల్లార్చండి. ఆపై తరిగిన ఖర్జూరాలను యాడ్ చేయండి. ఈ పిండిలో తేనె వేసి మిక్స్ చేయండి. ఆ తర్వాత లడ్డూల్లా చేసుకోండి. వాటిపై నువ్వుల గింజలు, కొబ్బరి పొడి కోట్ చేయండి.

గుమ్మడికాయ ఓట్స్ కేక్.. గుమ్మడి గింజలు – 1 కప్పు, గోధుమ పిండి – 1/2 కప్పు, సేమియా – 2 టేబుల్ స్పూన్లు, వేయించిన ఓట్స్ – 2 టేబుల్ స్పూన్లు, స్కిమ్డ్ మిల్క్ – 1 టేబుల్ స్పూన్, జాజికాయ పొడి –1/4 స్పూన్, ఉప్పు – చిటికెడు, బేకింగ్ పౌడర్ – 1/2 స్పూన్, సోడా బై-కార్బ్ – 2 చిటికెలు, వెన్న – 4 టీ స్పూన్లు, మైక్రోవేవ్ ప్రూఫ్ బౌల్‌లో గుమ్మడికాయ గింజలు, 2 టీస్పూన్ల నెయ్యి వేసి.. మైక్రోవేవ్‌లో 3 నిమిషాలు పాప్ చేయండి. దాన్ని బయటకు తీసి, దానిలో గోధుమ పిండి, సెమోలినా, ఓట్స్, స్కిమ్డ్ మిల్క్, జాజికాయ, ఉప్పు, సోడా, బేకింగ్ పౌడర్ వేసి బాగా కలపాలి. 10 నిమిషాలు మైక్రోవేవ్‌ను ప్రీహీట్ చేయండి. మైక్రోవేవ్ ప్రూఫ్ బౌల్‌లో కొద్దిగా నెయ్యి రాసి ఆ మిశ్రమాన్ని అందులో పోయాలి. పైనాపిల్ సోర్బెట్.. ఫ్రీజ్ చేసిన పైనాపిల్ – 1, ఫ్రీజ్ చేసిన మామిడి ముక్కలు – 1 కప్పు, నిమ్మరసం – 1 టేబుల్ స్పూన్, నీళ్లు – 1 కప్పు, ఇలా తయారు చేసుకోండి.. పైనాపిల్, మామిడి ముక్కలు, నిమ్మరసం వేసి బ్రెండర్‌లో వేయండి. దీన్ని క్రీమ్‌లా వచ్చే వరక్ బ్లెండ్ చేయండి, అవసరం అయితే కొన్ని నీళ్లు వేసి బ్లెండ్ చేయండి. దీన్ని కూల్‌కూల్‌గా ఎంజాయ్ చేయండి.





# స్కిన్ మెరుస్తుంది..







ముఖం మెరవాలని అందరికీ ఉంటుంది. అందుకోసం కెమికల్ ప్రోడక్ట్స్ కాకుండా నేచురల్ ప్రోడక్ట్స్‌ని వాడాలి. అలాంటి ప్రోడక్ట్స్ గురించి తెలుసుకోండి. శరీరంలో అతి పెద్ద అవయవం చర్మం. చర్మం ఆరోగ్యం ఉంటే మెరుస్తూ కనిపిస్తుంది. మీ స్కిన్ ఎప్పుడూ మెరుస్తూ అందంగా కనిపించాలంటే సరైన స్కిన్ కేర్ ముఖ్యం. దీనికి ఇంట్లో తయారు చేసే ప్యాక్ కూడా సరిపోతుంది. అలాంటి ఓ ప్యాక్ గురించి తెలుసుకుందాం. దీనికి కావాల్సిన పదార్థాలు, వాటితో బెనిఫిట్స్ గురించి తెలుసుకోండి.

పసుపులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇది చర్మాన్ని కాంతివంతంగా ఉంచుతుంది. పసుపుని ఫేస్‌ప్యాక్ ప్రోడక్ట్స్‌లో కలిపి సహజమైన గ్లో వస్తుంది. ఇది మొటిమలు, సోరియాస్, గాయాలను కూడా నయం చేస్తుంది. ఏం చేయాలంటే.. శనగపిండి, పసుపు పొడిని బాగా మిక్స్ చేసి అందులో పెరుగు వేసి పేస్ట్‌లా చేసి ముఖం, మెడకి అప్లై చేయాలి. 5 నిమిషాల తర్వాత ముఖాన్ని సున్నితంగా మసాజ్ చేయండి. దీంతో మృతకణాలు తొలగిపోతాయి. తర్వాత గోరువెచ్చని నీటితో క్లీన్ చేయాలి. చల్లని నీటితో ముఖం కడగాలి. మగవారు అయితే పసుపు వాడకపోయినా పర్లేదు. పెరుగు ఓ అద్భుత ప్రోబయోటిక్ ఫుడ్. ఇది చర్మాన్ని కూడా అందంగా చేస్తుంది. దీన్ని వారానికి రెండు, మూడుసార్లు ఫేస్ ప్యాక్ వేయాలి. దీని వల్ల చర్మం మృదువుగా చేస్తుంది.ఇది సహజ మాయిశ్చరైజర్‌గా పనిచేసి మొటిమలని తొలగిస్తుంది. చర్మ చికాకుని తగ్గించి యవ్వనంగా కనిపించేలా చేస్తుంది. 5 టీ స్పూన్ల పెరుగు తీసుకుని అందులో నిమ్మ, నారింజ రసం వేసి మిక్స్ చేయాలి. 20 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో ముఖాన్ని క్లీన్ చేయాలి. ఇది చర్మ రంధ్రాలను బిగుతుగా ఉంచుతుంది.

దోసకాయ.. దోసకాయలో విటమిన్ సి, కె, మాంగనీస్, బీటా కెరోటిన్ వంటి ముఖ్య పోషకాలు ఉన్నాయి. అందుకే, ఫేషియల్ చేసినప్పుడు కళ్ళపై దోసకాయ ముక్కలు పెడతారు. దీని వల్ల కళ్ళు చల్లగా మారతాయి. చర్మాన్ని తాజాగా కనిపించేలా చేస్తుంది. యవ్వనంగా ఉంచుతుంది. ఇది చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది. ఇది సన్ బర్న్, చర్మం ఎర్రగా మారడం, దద్దుర్లు, కంటి శుక్లం, కండ్ల కలక వంటి సమస్యల్ని దూరం చేస్తుంది. ఏం చేయాలంటే.. దోసకాయని ముక్కలు చేసి పేస్ట్ చేయాలి. దీన్ని ముఖానికి అప్లై చేసి 15 నిమిషాల తర్వాత చల్లని నీటితో కడగాలి. చర్మం పొడిబారిన తర్వాత మాయిశ్చరైజర్‌ని రాయాలి.

కొబ్బరినూనె.. కొబ్బరినూనెలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్, హీలింగ్ గుణాలు ఉన్నాయి. అయితే, అలర్జీ వంటి సమస్యలు ఉన్నవారు దీనిని వాడకూడదు. దీనిని ఎలా వాడాలంటే.. ముఖానికి మేకప్ ఉంటే ముందుగా క్లీన్ చేయండి.ఆ తర్వాత కొబ్బరినూనె రాయండి. ఇది మంచి మాయిశ్చరైజర్‌లా పనిచేస్తుంది. దీంతో ముఖాన్ని మసాజ్ చేయండి. క్లెన్సర్‌తో క్లీన్ చేసే ముందు ఇలా చేయండి.

అలోవేరా.. అలోవేరా చర్మాన్ని మృదువుగా, ఆరోగ్యంగా చేస్తుంది. అలోవెరా చర్మంలో కొత్త కణాలను పెంచుతుంది. రంధ్రాలు మూసుకుపోకుండా చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది. దీనిని రోజూ వాడడం వల్ల చర్మం ఆరోగ్యంగా మెరుస్తుంది. అందుకోసం కలబంద జెల్‌ని తీసుకుని పాలతో కలిపి ముఖం, మెడకి అప్లై చేసి 30 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో క్లీన్ చేయొచ్చు.

బెనిఫిట్స్.. ఫేస్‌ప్యాక్ వేసుకుంటే చర్మం హైడ్రేట్ అయి చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేస్తాయి. పదార్థాలు చర్మంలోకి చొచ్చుకుపోవడాన్ని సులభతరం చేస్తాయి. ఫేస్‌ప్యాక్‌ని చర్మ రకాన్ని బట్టి వారానికి ఒకటి నుండి మూడుసార్లు వాడాలి. దీంతో పాటు క్లెన్సింగ్, టోనింగ్, మాయిశ్చరైజర్ వాడడం చర్మానికి అవసరం. ఇది చర్మ కణాలను హైడ్రేట్ చేస్తుంది. చర్మం %జూం% స్థాయిని రీబ్యాలెన్స్ చేస్తుంది. దీంతో చర్మం మృదువుగా మారుతుంది



# ఇదీ రెబలోడి మేనియా

సలార్ సినిమాలోని ఫైట్లకు సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంటుందన్న సంగతి తెలిసిందే. రోజూ సలార్ పెట్టుకుని.. కాటేరమ్మ, కోల్ మైన్ ఫైట్లు చూసి రావడం అనేది రెబల్ ఫ్యాన్స్‌కి అలవాటు అంటూ మీమ్స్ వస్తుంటాయి. ఇక ప్రభాస్ సలార్ సినిమా బాక్సాఫీస్ వద్ద ఓ మోస్తరుగా ఆడింది. కానీ అందులోని యాక్షన్ సీక్వెన్స్‌లు మాత్రం బ్లాక్ బస్టర్ అయ్యాయి. వీటికి నిదర్శనమే ఈ కాలేజ్ వీడియో అనేలా ఉంది. కాలేజ్‌లో స్టేజ్ మీద సలార్ ఫైట్‌ను స్టూడెంట్లు రీ క్రియేట్ చేశారు.

సోషల్ మీడియాలో ఎప్పుడు ఏది ఎలా ఎందుకు వైరల్ అవుతుందో చెప్పలేం. ఏ కంటెంట్ ఎవరికి ఎప్పుడు నచ్చుతుందో చెప్పలేం. ట్రెండ్‌ను క్రియేట్ చేయడం, ఫాలో చేయడం అన్నది సోషల్ మీడియాలో కామన్ అయింది. మామూలుగా కాలేజ్ ఈవెంట్లు అంటే స్టేజ్ మీద డ్యాన్సులు వేస్తుంటారు. కానీ ఓ కాలేజ్ స్టూడెంట్లు అయితే ఏకంగా సలర్ కోల్ మైన్ ఫైట్‌ను రీక్రియేట్ చేసే ప్రయత్నం చేశారు. ప్రస్తుతం ఈ ప్రయోగం అందరినీ ఆకట్టుకుంటోంది.

ప్రభాస్ సలార్ సినిమా డైలాగ్స్ తక్కువ. యాక్షన్ ఎక్కువ. ప్రశాంత్ నీల్ మార్క్ యాక్షన్ సీక్వెన్స్, కట్స్ సలార్‌లో కనిపిస్తాయి. అయితే సలార్ వెయ్యి కోట్లు కలెక్ట్ చేస్తుందని అంతా భావించారు. కానీ ఇది ఉగ్రం మూవీకి రీమేక్ అని అందరికీ తెలియడంతో కాస్త డల్ అయింది. వెయ్యి కోట్లు అనుకున్న సలార్ కాస్తా ఆరు వందల కోట్ల వరకు మాత్రమే కలెక్ట్ చేసింది. దీంతో సలార్ రెండో పార్ట్ ఉందని, పక్కన పెట్టేస్తారేమో అని అంతా అనుకున్నారు. కానీ సలార్ 2 కచ్చితంగా ఉంటుందని ప్రశాంత్ నీల్, పృథ్వీరాజ్ సుకుమారన్ చెబుతున్నాడు. ఇప్పటికీ ఓటీటీలో సలార్ ట్రెండ్ అవుతూనే ఉంటుంది. సలార్‌లోని యాక్షన్ సీక్వెన్సులను రోజూ రిపీటెడ్‌గా చూసుకుంటూ ఉంటారు. రెబల్ ఫ్యాన్స్ అయితే రోజూ అదొక దినచర్యగా పాటిస్తుంటారు. ఓటీటీ ఆన్ చేసి సలార్ పెట్టి.. అందులోని ఫైట్స్ సీక్వెన్స్ చూసి రోజుని స్టార్ట్ చేస్తుంటారు.

# ‘వీరమల్లు’ లవ్ మోడ్ ఆన్..



హరి హర వీరమల్లు నుంచి వాలెంటైన్స్ డేకి స్పెషల్ పోస్టర్ వచ్చింది. దీంతో పాటు రెండో పాటకు సంబంధించిన అప్డేట్ కూడా ఇచ్చారు. నిధి అగర్వాల్, పవన్ కళ్యాణ్ మధ్య మంచి లవ్ ట్రాక్ కూడా ఉందని ఈ పోస్టర్‌తో అర్థం అవుతోంది. నిధి అగర్వాల్‌కు మంచి స్క్రీన్ స్పేస్ దక్కే ఉంటుందని తెలుస్తోంది. ఇక ఈ రెండో పాటను ఫిబ్రవరి 24న రిలీజ్ చేస్తారని ప్రకటించారు.

హరి హర వీరమల్లు నుంచి వాలెంటైన్స్ డే సందర్భంగా ఓ కూల్ పోస్టర్‌ను వదిలారు. పవన్ కళ్యాణ్, నిధి అగర్వాల్ ఈ పోస్టర్‌లో ఎంతో చూడముచ్చటగా కనిపిస్తున్నారు. కొల్లగొట్టినాదిరో అంటూ సాగే రెండో పాటను ఫిబ్రవరి 24న రిలీజ్ చేస్తున్నట్టుగా ప్రకటించారు. ఈ రెండో పాటకు సంబంధించిన అప్డేట్ ఇప్పుడు నెట్టింట్లో వైరల్ అవుతోంది. మాట వినాలి అంటూ వదిలిన ఫస్ట్ సింగిల్‌కు మంచి రెస్పాన్స్ వచ్చిన సంగతి తెలిసిందే.

పవన్ కళ్యాణ్ హరి హర వీరమల్లు ఆలస్యం అవుతూనే వస్తోంది. మార్చి 28న ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తారని యూనిట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. మధ్యలో ఈ మూవీని వాయిదా వేస్తారని అన్నారు. రెండు పార్టులుగా సినిమాను విడగొట్టిన సంగతి తెలిసిందే. మొదటి పార్టుని చాలా వరకు క్రిష్ కంప్లీట్ చేశాడు. కానీ ఇప్పుడు ఈ ప్యాచ్ వర్క్‌లు మిగతా పనుల్ని ఏఎం రత్నం కొడుకు జ్యోతి కృష్ణ కంప్లీట్ చేస్తున్నాడు. హరి హర వీరమల్లు రెండో పార్ట్ మొత్తాన్ని కూడా జ్యోతి కృష్ణ తెరకెక్కిస్తాడు. అసలు ఈ మొదటి పార్ట్ షూటింగ్ ఎప్పుడు ఫినిష్ అవుతుందా? అని అంతా ఎదురుచూస్తున్నారు. చెప్పిన టైంకి సినిమాను డెలివరీ చేస్తారా? అనే అనుమానం అందరిలోనూ ఉంది. అయితే హరి హర వీరమల్లు వస్తోంది కాబట్టే.. విజయ్ దేవరకొండ కింగ్ డమ్ సినిమాను సమ్మర్ ఎండింగ్‌లో ప్లాన్ చేశారని అంటున్నారు. హరి హర వీరమల్లు ఫస్ట్ సింగిల్ మాట వినాలి పూర్తిగా లీక్ అయిన సంగతి తెలిసిందే. ఇక పాట లీక్ అయింది కదా ఆ తరువాత అధికారికంగా పాటను వదిలారు. ఇక ఇప్పుడు రెండో పాటకు సంబంధించిన అప్డేట్‌తో హరి హర వీరమల్లు టీం సందడి చేస్తోంది. త్వరగా మ్యూజికల్ ప్రమోషన్స్‌ను ఫినిష్ టీజర్, ట్రైలర్‌తో మరింత హైప్ పెంచేయాలని యూనిట్ ప్లాన్ చేస్తున్నట్టుగా తెలుస్తోంది.

# 22 ఏళ్ళ తర్వాత యాక్టర్‌గా థమన్..



మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ఎస్ థమన్ ప్రస్తుతం పలు క్రేజీ ప్రాజెక్ట్స్ తో బిజీగా ఉన్నాడు. కెరీర్ తొలినాళ్లలో శంకర్ దర్శకత్వంలో ‘బాయ్స్’ సినిమా చేసిన థమన్.. ఆ తర్వాత ‘మిస్టర్ మజ్ను’ ‘బేబీ జాన్’ వంటి చిత్రాల్లో క్యామియో అప్పీరియన్స్ ఇచ్చాడు. కొన్ని మ్యూజిక్ వీడియోలతో అలరించాడు. రెండు దశాబ్దాల తరువాత థమన్ మరోసారి బిగ్ స్క్రీన్ మీదకు రావడానికి సిద్ధమయ్యారు. తాజాగా ఆయన నటిస్తున్న సినిమా టైటిల్ టీజర్ ను సోషల్ మీడియాలో షేర్ చేసారు.

నేషనల్ అవార్డ్ విన్నింగ్ మ్యూజిక్ కంపోజర్ ఎస్.థమన్.. యాక్టర్ గా కెరీర్ ప్రారంభించిన సంగతి తెలిసిందే. 2023లో శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన ‘బాయ్స్’ సినిమాతో నటుడిగా పరిచయమయ్యాడు. అందులో హీరో సిద్ధార్థ్ ఫ్రెండ్ గా కనిపించాడు. ఆ తర్వాత మళ్ళీ ఏ సినిమాలోనూ థమన్ నటించాడు. అలా వచ్చి ఇలా వెళ్లిపోయే స్పెషల్ అప్పీరియన్స్ ఇచ్చాడు కానీ.. ఫుల్ లెన్త్ రోల్ చేయలేదు. మ్యూజిక్ మీద ఫోకస్ పెట్టి, నటనకు దూరంగా ఉంటూ వచ్చాడు. అయితే దాదాపు 22 ఏళ్ళ తరువాత తమన్ రీఎంట్రీ ఇవ్వడానికి రెడీ అయ్యారు. థమన్ ఇప్పుడు ‘ఇదయమ్ మురళి’ అనే తమిళ చిత్రంలో నటిస్తున్నారు. తెలుగు ఆడియన్స్ కు సుపరిచితమైన అథర్వ మురళి ఈ సినిమాలో హీరో. వాలంటైన్స్ డే స్పెషల్ గా ఈ మూవీ టైటిల్ ను అనౌన్స్ చేసారు. ఫస్ట్ లుక్ అండ్ టైటిల్ టీజర్ ను కూడా రిలీజ్ చేసారు. ఈ సందర్భంగా థమన్ ట్వీట్ చేస్తూ.. ఈ సినిమా చాలా కాలం గుర్తుండిపోతుందని, అథర్వ మురళితో కలిసి పెద్ద హిట్ కొట్టబోతున్నామని అని పేర్కొన్నారు. టీజర్ చూస్తుంటే థమన్ ఈ సినిమాలో హీరో ఫ్రెండ్ గా ఇంపార్టెంట్ క్యారక్టర్ ప్లే చేస్తున్నట్లుగా తెలుస్తోంది.

‘వరల్డ్ లోనే ఫస్ట్ ఎమోషన్ లవ్’ అంటూ ప్రారంభమైన ‘ఇదయమ్ మురళి’ టైటిల్ టీజర్ ఆకట్టుకుంటోంది. ఇందులో థమన్ అప్పుడే చదువులు పూర్తి చేసుకున్న ఒక డాక్టర్ గా కనిపించబోతున్నట్లు తెలుస్తోంది. 2012 వాలెంటైన్స్ డేకి అథర్వ హెల్ప్ తో థమన్ ఒక అమ్మాయికి ప్రపోజ్ చేయడం, వెంటనే ఆమె ఓకే చెప్పడం, అప్పటికప్పుడే చర్చ్ ఫాదర్ ను తీసుకొచ్చి వారిద్దరికీ పెళ్లి చేయడానికి ప్రయత్నించడం వంటి సన్నివేశాలతో ఇంట్రెస్టింగ్ గా సాగింది. ఆ వెంటనే కథను 2025 న్యూయార్క్ కి షిఫ్ట్ చేసి, ఇదొక బ్యూటిఫుల్ ఎమోషనల్ లవ్ డ్రామా అనే హింట్ ఇచ్చారు.



# వీడియోలు షేర్ చేసిన అమీషా

బాలీవుడ్ సీనియర్ హీరో సన్నీ డియోల్ ప్రధాన పాత్రలో నటించిన సినిమా ‘గదర్ 2’. ఇందులో అమీషా పటేల్, ఉత్కర్ష్ శర్మ ముఖ్య పాత్రలు పోషించారు. అనిల్ శర్మ దర్శకత్వం వహించిన ఈ చిత్రం 2023 ఇండిపెండెన్స్ డే స్పెషల్ గా రిలీజయ్యింది. బాక్సాఫీస్ దగ్గర సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. అయితే దర్శకుడు తనకు చెప్పకుండా ఈ సినిమా క్లైమాక్స్ మార్చేసాడని అమీషా ఆరోపించింది. అప్పటి నుంచి ఇద్దరి మధ్య వివాదం కొనసాగుతోంది. తాజాగా దీనికి సంబంధించిన అమీషా కొన్ని వీడియోలు పంచుకుంది.

కోవిడ్ పాండమిక్ తర్వాత బాలీవుడ్ బాక్సాఫీస్ కు ఊపిరి పోసిన సినిమా ‘గదర్ 2’. సన్నీ డియోల్, అమీషా పటేల్, ఉత్కర్ష్ శర్మ కలిసి నటించిన ఈ చిత్రం ఘన విజయం సాధించింది. ప్రపంచ వ్యాప్తంగా 690 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఈ సినిమా చూడటానికి జనాలు ట్రాక్టర్లు, ట్రక్కుల్లో థియేటర్లకు తరలి వచ్చారంటేనే అర్థం చేసుకోవచ్చు. అయితే ఈ మూవీ క్లైమాక్స్ విషయంలో దర్శకుడు – హీరోయిన్ మధ్య వివాదం నెలకొంది. నేరేషన్ టైంలో తనకు చెప్పిన సీన్ ని మార్చేసి తీసినట్లుగా అమీషా ఓ ఇంటర్వ్యూలో చెప్పింది. తాజాగా నెరేషన్‌కు సంబంధించిన కొన్ని వీడియో ప్రూఫ్స్ ని సోషల్ మీడియాలో షేర్ చేసింది.

‘2001’లో వచ్చిన ‘గదర్: ఏక్ ప్రేమ్ కథ’ చిత్రానికి సీక్వెల్ గా ‘గదర్ 2’ రూపొందింది. ఇందులో తారాసింగ్ గా సన్నీ డియోల్, సకీనానేగా అమీషా పటేల్, చరణ్ జీత్ క్యారక్టర్ ను దర్శకుడు అనిల్ శర్మ తనయుడు ఉత్కర్ష్ శర్మ పోషించారు. అయితే సినిమా క్లైమాక్స్ లో విలన్ ను సకీనానే చంపుతు ందని తనకు చెప్పారని, కానీ చివరకు ఆ సన్నివేశాన్ని మార్చేసి చరణ్ జీత్ పాత్రతో విలన్‌ను చంపిం చారని అమీషా ఆరోపించింది. దీనిపై అనిల్ శర్మ స్పందిస్తూ అమీషా అబద్ధం చెబుతో ందని అన్నారు. ఈ నేపథ్యంలోనే అమీషా దర్శకుడి నేరేషన్ వీడియోలను పోస్ట్ చేసింది.ఖ‘గదర్ 2’ క్లైమాక్స్‌లో లో విలన్‌ను చంపేస్తానని అనిల్ శర్మ పబ్లిక్ గా మాట్లాడుతూ నాతో చెబుతున్న వీడియో ఇది. ఇందులో విలన్‌ను సకీనానే చంపుతుందని ఆయన చెప్పాడు. ఇప్పుడు మాత్రం ఆయన తాను అలా చెప్పలేదని అంటున్నాడు. అలా ఎలా చెబుతాడు? ఇప్పుడు వీడియోలతో సహా ప్రూఫ్స్ పెడుతున్నాను. దీనికి సమాధానం చెప్పండి. ప్రపంచానికి నిజం తెలుసు. ఈ వీడియోలు మీ మోసపూరిత వాగ్దానానికి రుజువు అయినప్పుడు మీరు ఎలా తిరస్కరించగలరు?” అని అమీషా పటేల్ ఎక్స్ లో పోస్ట్ పెట్టింది. మూడు పార్టులుగా పెట్టిన ఈ వీడియోలు నెట్టింట వైరల్ అయ్యాయి. తాజాగా అనిల్ శర్మ ఇంటర్వ్యూకి సంబంధించిన వీడియో క్లిప్పింగ్స్ పంచుకుంది. అలానే “ఖచ్చితంగా సకీనా లేకుండా తారా లేదు, తారా లేకుండా సకీనా లేదు” అంటూ పోస్ట్ పెట్టింది.

# హీరో ఎవరో చెప్పిన విష్ణు





మంచు విష్ణు నటించిన లేటెస్ట్ పాన్ ఇండియా మూవీ ‘కన్నప్ప’. శివ భక్తుడు కన్నప్ప కథ ఆధారంగా ఈ మైథలాజికల్ డ్రామా తెరకెక్కింది. ఇది విష్ణు డ్రీం ప్రాజెక్ట్. రూ.100 కోట్లకు పైగా భారీ బడ్జెట్ తో తన హోమ్ ప్రొడక్షన్ లో నిర్మించారు. సమ్మర్ లో రిలీజ్ కాబోతున్న ఈ మూవీ ప్రమోషన్స్ చాలా రోజుల క్రితమే మొదలయ్యాయి. తెలుగుతో పాటుగా హిందీ, తమిళ, మలయాళ భాషల్లో జోరుగా ప్రమోషన్స్ చేస్తున్నారు. ఇందులో భాగంగా విష్ణు తాజాగా ఓ తమిళ మీడియాతో మాట్లాడుతూ తన తండ్రి మోహన్ బాబు బయోపిక్ తీయాలనే తన మనసులోని కోరికను వెలిబుచ్చారు.

తెలుగు చిత్ర పరిశ్రమలో విలక్షణ నటుడు మంచు మోహన్ బాబుకి ప్రత్యేకమైన స్థానం ఉంటుంది. హీరోగా, విలన్ గా, కామెడీ విలన్ గా, కమెడియన్ గా, క్యారక్టర్ ఆర్టిస్టుగా ఎన్నో విభిన్నమైన పాత్రల్లో సినీ అభిమానులను అలరించారు. 565కి పైగా చిత్రాల్లో తన విలక్షమైన నటనతో, డైలాగ్ డెలివరీతో మెప్పించారు. అందుకే ఫ్యాన్స్ ఆయన్ను ‘డైలాగ్ కింగ్’ అని, ‘కలెక్షన్ కింగ్’ అని పిలుచుకుంటున్నారు. నటుడిగానే కాకుండా నిర్మాతగానూ రాణించారు. సినీ ఇండస్ట్రీలో 50 ఏళ్ళ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న మోహన్ బాబు బయోపిక్ తీయాలని ఆయన పెద్ద కొడుకు మంచు విష్ణు ఆశ పడుతున్నారు.

‘కన్నప్ప’ మూవీ ప్రమోషన్స్ లో భాగంగా మంచు విష్ణు తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన తండ్రి మోహన్ బాబు బయోపిక్ గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. ఇప్పటికిప్పుడు తన తండ్రి బయోపిక్ తీయాలనే ఆలోచన లేదని, కానీ భవిష్యత్ లో తీసే అవకాశం ఉందని తెలిపారు. కానీ అందులో తాను హీరోగా నటించనని, ఎందుకంటే తన తండ్రి పాత్రకి పూర్తి స్థాయిలో న్యాయం చేయలేనని అన్నారు. మోహన్ బాబు బయోపిక్ తీస్తే మాత్రం కచ్చితంగా తమిళ హీరో సూర్యతో తీస్తానని మంచు విష్ణు చెప్పారు. తన బ్యానర్ లో సొంత నిర్మాణంలో ఆ బయోపిక్ రూపొందిస్తానని పేర్కొన్నారు.

మోహన్ బాబు లైఫ్ లో సినిమాకి అవసరమైన ఎలిమెంట్స్ ఉన్నాయనే చెప్పాలి. భక్తవత్సలం నాయుడుగా ఎలాంటి సినీ బ్యాగ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీలో అడుగుపెట్టి ఇంత పెద్ద స్థాయికి ఎదిగారు. ఆయన సినీ కెరీర్, రాజకీయ వ్యక్తిగత జీవితంలో ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొన్నారు. తన నట వారసులుగా మంచు విష్ణు, మనోజ్, లక్ష్మీ ప్రసన్నలను చిత్ర పరిశ్రమలోకి తీసుకురావడం దగ్గర నుంచి.. నిన్న మొన్నటి మంచు ఫ్యామిలీలో వివాదం వరకూ ఎన్నెన్నో ఆసక్తికరమైన పరిణామాలు చోటు చేసుకున్నాయి. కనుక ఆయన లైఫ్ స్టోరీతో బయోపిక్ తీస్తే వర్కౌట్ అవుతుందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

ఇక హీరో సూర్యతోనూ మంచు ఫ్యామిలీకి సత్సంబంధాలు ఉన్నాయి. గతంలో సూర్య హోమ్ బ్యానర్ లో తెరకెక్కిన ‘ఆకాశం నీ హద్దురా’ సినిమాలో మోహన్ బాబు కీలక పాత్ర పోషించారు. ఆ సమయంలో ఇరువురు చాలా సార్లు కలుసుకున్నారు. సూర్య సైతం మోహన్ బాబు అంటే తనకు చాలా గౌరవం ఉందని పలు సందర్భాల్లో అన్నారు. మరి ఫ్యూచర్ లో మోహన్ బాబు బయోపిక్ తీయాలని అనుకుంటే, సూర్య లీడ్ రోల్ లో నటిచడానికి అంగీకరిస్తారేమో చూడాలి. ఇక ‘కన్నప్ప’ విషయానికొస్తే ఏప్రిల్ 26న ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

# గీతా ఆర్ట్స్‌లో కింగ్ నాగార్జున..



గీతా ఆర్ట్స్ బ్యానర్‌లో నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా నటించిన సినిమా ‘తండేల్’. అల్లు అరవింద్ ప్రెజెంట్స్‌లో బన్నీ వాసు నిర్మించారు. చందూ మొండేటి దర్శకత్వం వహించిన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ సక్సెస్ సాధించింది. ఈ నేపథ్యంలో నిన్న గురువారం సాయంత్రం శ్రీకాకుళంలో గ్రాండ్ గా థ్యాంక్యూ మీట్ నిర్వహించారు. కోడి రామ్మూర్తి నాయుడు స్టేడియంలో జరిగిన ఈ ఈవెంట్ కు హీరోహీరోయిన్లు, దర్శక నిర్మాతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అల్లు అరవింద్ మాట్లాడుతూ త్వరలోనే మరో అక్కినేని హీరోతో సినిమా చేయబోతున్నట్లుగా ప్రకటించారు.

టాలీవుడ్ లో అక్కినేని – అల్లు ఫ్యామిలీల మధ్య స్పెషల్ బాండింగ్ ఉంది. అన్నపూర్ణ స్టూడియోస్ సంస్థను నిర్వహిస్తున్న కింగ్ నాగార్జున, గీతా ఆర్ట్స్ అధినేత అల్లు అరవింద్ మధ్య ఎన్నో ఏళ్ళ పరిచయం వుంది. రెగ్యులర్ గా కలుసుకోకపోయినా, కలిసినప్పుడు మాత్రం ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటారు. ఇక గీతా ఆర్ట్స్ బ్యానర్ లో అక్కినేని వారసులైన నాగచైతన్య, అఖిల్ లకు మంచి హిట్ సినిమాలు వచ్చాయి. ఈ క్రమంలో నాగ్ తో ఒక మూవీ చేయాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. అయితే త్వరలోనే నాగార్జునతో కూడా సినిమా ఉంటుందని అల్లు అరవింద్ హింట్ ఇచ్చారు.

‘తండేల్’ మూవీ బ్లాక్ బస్టర్ సక్సెస్ సాధించిన నేపథ్యంలో, నిన్న గురువారం సాయంత్రం శ్రీకాకుళంలో గ్రాండ్ గా థ్యాంక్యూ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ‘చైతన్య, అఖిల్ లకు హిట్ ఇచ్చారు.. కింగ్ నాగార్జునతో ఏదైనా మాస్ యాక్షన్ రొమాంటిక్ సినిమా చేసే ఆలోచన ఉందా?’ అని ప్రశ్నించగా.. కచ్చితంగా ఉంటుందని అల్లు అరవింద్ చెప్పారు. “మీరు చెప్పినట్టు కాదు కానీ, ఇంకో మంచి కథ తయారవుతోంది. స్క్రిప్ట్ పూర్తవ్వగానే నాగార్జునతో సినిమా ఉంటుంది” అని అన్నారు. దీని బట్టి త్వరలోనే అక్కినేని – అల్లు కాంబినేషన్ లో మరో ప్రాజెక్ట్ పట్టాలెక్కుతుందని క్లారిటీ వచ్చేసింది.

గీతా ఆర్ట్స్ బ్యానర్ లో యువసామ్రాట్ నాగచైతన్య హీరోగా ‘100% లవ్’ అనే సినిమా వచ్చింది. సుకుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంతో బన్నీ వాసు నిర్మాతగా పరిచయమయ్యారు. ఆ కృతజ్ఞతతోనే ఇప్పుడు చైతూతో భారీ బడ్జెట్ ఖర్చు చేసి ‘తండేల్’ చిత్రాన్ని రూపొందించారు. అక్కినేని హీరోని రూ.100 కోట్ల క్లబ్ లో కూర్చోబెడతానని ప్రామిస్ చేసారు. చెప్పినట్లుగానే ఈ సినిమా మరికొన్ని రోజుల్లో మైలురాయి మార్క్ ను క్రాస్ చేయబోతోంది. చందూ మొండేటి డైరెక్ట్ చేసిన ఈ రొమాంటిక్ యాక్షన్ థ్రిలర్ ఇప్పటికే రూ. 90 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది.

జీఏ2 పిక్చర్స్ బ్యానర్ లో అఖిల్ హీరోగా ‘మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్’ చిత్రాన్ని రూపొందించారు బన్నీ వాసు. బొమ్మరిల్లు భాస్కర్ తీసిన ఈ సినిమా కూడా మంచి విజయం సాధించింది. అఖిల్ కెరీర్ లో ఫస్ట్ హిట్ గా నిలిచింది. ఇలా అక్కినేని హీరోలకు మూడు బ్లాక్ బస్టర్ సినిమాలు ఇచ్చిన బన్నీ వాసు.. నాగార్జున డేట్స్ ఇస్తే గీతా ఆర్ట్స్ లో వీటన్నంటి కంటే పెద్ద సినిమా చేసి సూపర్ డూపర్ హిట్ కొడతామని ఇటీవల సక్సెస్ మీట్ లో అన్నారు. లేటెస్టుగా అల్లు అరవింద్ సైతం నాగ్ కోసం ఓ స్టోరీ రెడీ చేస్తున్నట్లుగా స్పష్టం చేసారు.

నాగార్జున విషయానికొస్తే.. గతేడాది సంక్రాంతికి ‘నా సామిరంగా’తో హిట్టు కొట్టారు. ఆ తర్వాత సోలోగా మరో సినిమా చేయలేదు. రజనీకాంత్ తో కలిసి ‘కూలీ’.. ధనుష్ తో ‘కుబేర’ వంటి చిత్రాల్లో ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు. ఇవి హిట్టయినా టోటల్ క్రెడిట్ నాగ్ ఒక్కడికే దక్కదు. అందుకే సోలోగా ఓ పెద్ద సినిమా చేయాలని అక్కినేని అభిమానులు కోరుకుంటున్నారు. ఏడాది కాలంగా ఎందరో డైరెక్టర్ల పేర్లు తెర మీదకు వచ్చాయి కానీ, ఏదీ ఫిక్స్ అవ్వలేదు. మరి త్వరలోనే కింగ్ తన నెక్స్ట్ ప్రాజెక్ట్ అనౌన్స్ మెంట్ తో వస్తారేమో చూడాలి.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer’s, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,